Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 233 Issue No :233 | గురువారం Thursday | జనవరి 15, 2026 15 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




**ప్రజాభూమి**

తెలుగు దినపత్రిక పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

**సంక్రాంతి శుభాకాంక్షలు**

సంక్రాంతి పర్వదిన సందర్భంగా మా కార్యాలయానికి **నేడు సెలవు..** శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం

ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి



## భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

- సంప్రదాయ ముగ్గుల పోటీలు..ఎడ్ల బండ్లపై ఊరేగింపు
- స్థానిక చిన్నారులకు ఆటల పోటీలు..పాల్గొన్న దేవాన్ష్
- గంగిరెద్దుల విన్యాసాలతో సందడిగా నారావారి పల్లె



ప్రజాభూమి ప్రతినిధి, కుప్పం : సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు.

2 పేజీలో..

### మురుగన్ నివాసంలో

## పొంగల్ వేడుకలు

**స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ**

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. - మిగతా 2లో..



### సంస్కృతీ సాంప్రదాయంలో భాగమే

## సంక్రాంతి పండుగ : గవర్నర్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సంక్రాంతి పండుగ మన సంస్కృతీ సాంప్రదాయంలో ఒక ముఖ్యమైన భాగమని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

2 పేజీలో..

### పల్లెల్లో అంతటా

## సంక్రాంతి శోభ

- కూటమి రాకతో పల్లెల్లో ప్రశాంత జీవనం
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు.

2 పేజీలో..



### గొల్లపూడిలో అంగరంగ వైభవంగా

## సంక్రాంతి సంబరాలు

- భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించడం
- తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : గత ప్రభుత్వంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులు ఎదుర్కొన్న క్షోభను త్యజించి వాటిని సంక్రాంతి భోగి మంటల్లో వేసి కొత్త ఆశలకు నాంది పలుకుతున్నారని సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి వన్ సెంటర్ వద్ద అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన భోగి వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

2 లో..



### భారీగా పెరిగిన బంగారం, వెండి

## ధరలు..

- 14 రోజుల్లో రూ.52 వేలు పెరిగిన వెండి
- ఫ్యూచర్ మార్కెట్లో ఒక్కరోజే రూ.12 వేలకు పైగా పెరిగిన వెండి ధర
- రూ.1.43 లక్షల వద్ద ట్రేడ్ అవుతున్న 10 గ్రాముల బంగారం ధర
- స్పాట్ మార్కెట్‌లో రూ.1,47,600 వద్ద పసిడి ధర

2 పేజీలో..

### వైభవోపేతంగా గోదాదేవి

## కళ్యాణం

- దైవిక అనుభూతితో పులకించిన భక్తజనులు
- పెద్ద సంఖ్యలో భక్తుల హాజరు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పున్నమ్మ తోటలోని దేవస్థానంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణం భక్తుల హృదయాలను పరవశింపజేసింది. శ్రీవైష్ణవ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ పుణ్యకార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో, వేద మంత్రోచ్చారణల నడుమ అత్యంత ఘనంగా సాగింది.

2 లో

### ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయంలో ఘనంగా

## సంక్రాంతి వేడుకలు

**భోగి మంటలతో ప్రారంభమైన ఉత్సవాలు : భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో సంక్రాంతి పండుగ వేడుకలు సంప్రదాయబద్ధంగా, అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు సంస్కృతి, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ఆలయ అధికారులు ఈ ఉత్సవాలను నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు శ్రీ మహాగణపతి స్వామి ఆలయం వద్ద భోగి మంటలు అత్యంత ఉత్సాహంగా వెలిగించారు.

2 పేజీలో..



### వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో

## భోగి సంబరాలు

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవోలను భోగి మంటల్లో దగ్ధం**

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా భోగి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ జారీ చేసిన జీవో కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేశారు.ఈ సందఅబశ్రీశ్రీర్భంగా వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ నేతఅబశ్రీశ్రీలు మీడియాతో మాట్లాడారు. వారు ఏమఅబశ్రీశ్రీన్నారంటే..

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి రైతుల పండుగ, భోగి మంటల్లో పనికిరాని వస్తువులను దగ్ధం చేసే సంప్రదాయానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో పనికిమాలిన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ జీవోలను భోగి మంటల్లో దఅబశ్రీశ్రీగ్ధం చేశాం. కార్పొరేట్ సంస్థలకు భూములు కారుచౌకగా కట్టబెడుతూ, ప్రజల

2 లో



## సంపాదకీయం

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్టాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి,
నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ
మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యప్రదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్ష్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని వివేచన చేసినట్లు పురాణ కథనం.

## వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో భోగి సంబరాలు



ఆందోళనలను పట్టించుకోకుండా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు తెరలేపడం దుర్మార్గం. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన చేయకపోతే, ఓటు అనే వజ్రాయుధంతో ప్రజలు ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయం.

**ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ..**
రాష్ట్రంలో రైతుల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమానికి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. వైయస్ జగన్ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించగా, వాటిని ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడాన్ని ప్రజలు సహించబోరు.

**మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ..**
సంక్రాంతి సందర్భంగా భోగి మంటల ద్వారా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశాం. వైయస్ జగన్ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండుగలా నిర్వహించారు, ప్రస్తుతం రైతులకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బలవంతపు భూసేకరణతో రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ తీరు దుర్మార్గం.

**మంగళగిరి ఇన్‌చార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ..**
కూటమి ప్రభుత్వ దుర్మార్గమైన చర్యలతో రైతులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామాల్లో వెలుగులు కనుమరుగయ్యాయి, ప్రజావ్యతిరేక పాలనను కూకటి వేళ్లతో పెకిలించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ప్రజలంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని వైసీపీ నేతలు అన్నారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం





మొదటి పేజీ తరువాయి

వరుసగా రెండోరోజు తన స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్వినీ, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి..
స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

## వైభవోపేతంగా గోదాదేవి కళ్యాణం

ఆలయ ప్రాంగణం అంతటా మంగళవాయిద్యాల నాదాలు, సుగంధ పుష్పాల అలంకరణలు భక్తుల్లో ప్రత్యేకమైన ఆనందాన్ని నింపాయి. ధనుర్మాసం ఆరంభం నుంచి దేవస్థానంలో నిత్యం గోదాదేవి, శ్రీకృష్ణుల స్వామివార్లకు నిత్య కైంకర్యాలు అర్పించారు.
అండాళ్‌గా ప్రసిద్ధి చెందిన గోదాదేవి, పరమభక్తితో విష్ణువునే వరుడిగా కోరిన మహానుభావురాలు. ఆమె భక్తి, త్యాగం, ప్రేమకు ప్రతీకగా ఈ కళ్యాణోత్సవాన్ని తిరుమలలో నిర్వహించడం విశేషంగా భావిస్తారు. గోదాదేవి కళ్యాణం ద్వారా భక్తి మార్గంలో నిలకడ, దైవానుభూతి ఎంత శ్రేష్ఠమో భక్తులకు తెలియజేస్తుంది. ధనుర్మాసం ముగింపు సందర్భంగా ఆలయ పండితులు మురళీకృష్ణ స్వామి అయ్యంగార్, వెంకట శశికిరణ్ లు శాస్త్రోక్తంగా వేద మంత్రాలు చదువుతూ గోదాదేవి కథను వివరించారు. విష్ణుచిత్తుడు (పెరియాళ్వారు) తులసివనంలో పాదాలు తీస్తుండగా అయోనిజురాలైన గోదాదేవి భూమిలో దొరికింది. ఆమెను కోదై (పూలమాల) పేరుతో పెంచుకున్నాడు, కాలక్రమేణా గోదాగా పిలిచేవారు.
గోదాదేవి (ఆండాళ్) శ్రీరంగనాథుడితో ఐక్యమైన ఘటన భోగి రోజునే జరిగినట్లు పురాణాలు చెబుతాయి. ఆమె తులసీ మాలలు తయారు చేసి విష్ణుమూర్తికి అర్పించుకుని, తిరుప్పావై వ్రతంతో పరమాత్మను పొందిన మహిమ ఈ రోజు పునరావృతం అవుతుంది. ఈ కళ్యాణం సంతానం, కల్యాణ ప్రాప్తికి ఫలదాయకం అని భక్తుల విశ్వాసం. ధనుర్మాస చివరి రోజైన భోగి రోజు విష్ణుచిత్తుని కలలో శ్రీరంగనాథుడు కనిపించి గోదాను శ్రీరంగానికి తీసుకురావాలని చెప్పాడు. అక్కడ భక్తుల సమక్షంలో గోదా రంగనాథునితో ఐక్యమైంది, ఆ కల్యాణ మహిమ ఏటా భోగి రోజు పునరావృతమవుతుందని గోదాదేవి కళ్యాణ విశిష్టతను వివరించారు. కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులు దైవికమైన అనుభూతితో గోదాదేవి ఆశీర్వచనం కోసం ప్రార్థించారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొనే సంతానం లేని దంపతులకు సంతానం కలుగుతుందనేది పురాణ గాథ. పెద్ద సంఖ్యలో భక్తుల రాక పురస్కరించుకొని ఆలయ పర్యవేక్షకులు మల్లికార్జున, ఇన్స్పెక్టర్ లలితా రమాదేవి పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. సుమారు 3000 మందికి పైగా కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. దేవస్థానం అధికారులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులందరూ కళ్యాణోత్సవాన్ని భక్తి పారవశ్యంతో తిలకించారు.

## గొల్లపూడిలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ.. రైతుల జీవితాల్లో అనిశ్చితి, అవమానాలకు కారణమైన పాత పట్టాదారు పాసుపుస్తకాలను త్యజించి, ప్రభుత్వం రాజముద్రతో జారీ చేస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలను స్వీకరించడం రైతులు ఆనందంతో ఉన్నారన్నారు.
భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించే సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అదే భావంతో రైతులు తమ బాధాకర అనుభవాలకు ముగింపు పలుకుతూ కొత్త నమ్మకం, భరోసాతో ముందుకు సాగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యంగా ముందుకు వెళ్లుతుందన్నారు. సంక్రాంతి పండుగకు వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకి వచ్చి పండుగ చేసుకుంటారన్నారు. గత ప్రభుత్వంలో రైతులు చాలామంది రైతులు పట్టాదారు పుస్తకాల విషయంలో
క్షోభ పడ్డారన్నారు. రైతుల ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం రాజముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాలు అందిస్తుందన్నారు. రైతులు పాత పట్టాదార్ పాస్ పుస్కకాలను భోగి మంటల్లో వేసి పండుగ జరుపుకుంటున్నారన్నారు.
రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంచి పాలనను అందిస్తున్నారన్నారు. ధాన్యం డబ్బులను 24 గంటల్లో రైతు ఖాతాల్లో వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.. రాష్ట్రంలో యువతీయువకులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తుందన్నారు. తెలుగు ప్రజల జీవితాల్లోని కష్టాలు భోగి మంటల్లో దగ్ధమై, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి వెల్లివెరియాలని ఆకాంక్షించారు.. అందరి మనోభావాలను గతంలో దెబ్బతీసారని.. అలాంటి ఆలోచనలు మంటల్లో కాలిపోవాలని ఆశిస్తున్నానని మంత్రి కొలుసు పార్థసారధి తెలియజేసారు. శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలందరూ శాంతి, సుస్థిరతలతో సంక్రాంతి జరుపుకుంటున్నారు. భోగి మంటల్లో పాత పుస్తకాలను వేసి భోగి పండుగను జరుపుకుంటున్నారన్నారు.
మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబంలో పండుగ వెలుగులు నిండాలని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆకాంక్షించారు.ముందుగా గొల్లపూడి వన్ టౌన్ సెంటర్ లో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ లు కలిసి సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వెలిగించారు.

## భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు..

**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** ఫ్యూచర్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరగాయి. భౌగోళిక ఉద్రిక్తతలతో పాటు అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు ఖరీదైన లోహాల ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి. ఇరాన్‌లో పౌరుల ఆందోళనలు, ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు బంగారం, వెండి ధరల పరుగుకు అనుకూలంగా మారాయి.ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఒక్కరోజే రూ.12 వేలకు పైగా పెరగగా, కొత్త సంవత్సరంలో రూ.52 వేలు పెరగడం విశేషం. ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర మార్చి డెలివరీ కాంట్రాక్ట్ ఈరోజు రూ.12,803 పెరిగి రూ.2.87 లక్షలకు చేరుకుంది. బంగారం 10 గ్రాములు రూ.1.43 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర నాలుగు రోజుల్లోనే రూ.35 వేలు పెరిగింది. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి రూ.2.35 లక్షలుగా ఉన్న వెండి ధర 2026లో రూ.52 వేలు పెరిగింది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ఫిబ్రవరి కాంట్రాక్ట్ ఒక్కరోజులో రూ.932 పెరిగి రూ.1.43 లక్షలకు చేరుకుని సరి కొత్త రికార్డును నమోదు చేసింది.

**స్పాట్ బంగారం ధర :** హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్పాట్ గోల్డ్ ధర రూ.1,47,600, 22 క్యారెట్ల పసిడి రూ.1,31,650గా నమోదయింది. స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,88,300గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర రూ.4,638.75 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, వెండి డాలర్ల 90 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.



## పల్లెల్లో అంతటా సంక్రాంతి శోభ

కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పవన్ ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్నారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు.

## మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

## ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



ఈ వేడుకలో ఆలయ ఛైర్మన్, ఈవో, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.సంప్రదాయ కార్యక్రమాలు: బోగి మంటల అనంతరం శాస్త్రోక్తంగా గంగిరెద్దుల విన్యాసాలు, బొమ్మల కొలువు వంటి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు.
ముఖ్య ఘట్టాలు: ఈ మూడు రోజుల పండుగలో భాగంగా మకర సంక్రాంతి, కనుమ పండుగ రోజుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ఛైర్మన్ బోర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె. సీనా నాయక్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, అర్చకులు శ్రీధర్ శర్మ మరియు ఆలయ సిబ్బంది, వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షిస్తూ, ఈ వేడుకలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## సంస్కృతీ సాంప్రదాయంలో భాగమే సంక్రాంతి పండుగ : గవర్నర్

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సాహ భరితమైన సంక్రాంతి వేడుకలు మన యుగాల నాటి సంప్రదాయాలు, సమాజంలోని అన్ని వర్గాలను కలిపి ఉంచే వైభవమైన గతం యొక్క జ్ఞాపకాలను వెలికితీస్తాయి.ఈ శుభ సందర్భంగా మనందరిలో ప్రేమ, ఆప్యాయత, స్నేహం సోదరభావం పెంపొందిస్తుందన్నారు.



ప్రజాభూమి

జనరల్ 3

గురువారం 15, జనవరి 2026

# అంగరంగ వైభవంగా గోదా సమేత రంగనాయకుల కళ్యాణ మహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం విజయవాడ రోడ్డులో గల శ్రీ అభయ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భోగి పండుగ సందర్భంగా శ్రీ గోదా సమేత రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్వక్సేన పూజ, రక్షాధారణ, కన్యాదానం, మాంగళ్య పూజ తదితర వైదిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ



వైదిక కార్యక్రమాలకు శ్రీ శుభగిరి శ్రీనివాస సత్సంగం ధార్మిక సేవా సంస్థ అధ్యక్షులు, వైఖానస ఆగమ పండితులు రత్నాకరం వెంకట రామకృష్ణ దీక్షితులు యజ్ఞిక పర్యవేక్షణ వహించగా, ఆలయ అర్చకులు రత్నాకరం మహేంద్ర చక్రవర్తి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రాజమహేంద్రి మహిళా జూనియర్ డిగ్రీ పీజీ కళాశాల చైర్మన్ డాక్టర్ పీకే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు




ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలల చైర్మన్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య ఆధ్వర్యంలో బుధవారం ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ పర్యవేక్షణలో మున్సిపల్ కాలనీ గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా పుర ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ గుడ చైర్మన్ గన్ని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగ్, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు షఫీ బేగ్, కేకే సంజీవరావు, డాక్టర్ రాజశేఖర్, కిశోర్‌కుమార్ జైన్, మేడవరపు భద్రం దొర, బెజవాడ రంగారావు, జాలా నటరాజ్, మహమ్మద్ ఫసివుల్లా బేగ్, తాడి సూరిబాబు, కాకర్ల హరిబాబు, రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మునిసిపల్ కాలనీ వాసులు వెంట రాగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి సత్య సౌందర్య మితాక్షి మేఘన్ రెడ్డి లు కలసి సుందరంగా అలంకరించిన దుగలు,కర్రలను వెలిగించి భోగిమంటలు వేశారు . గంగిరెద్దుల మేళం, హరిదాసు కీర్తనలు, పిల్లల డాన్సులు, ఎడ్లబండ్లు, గుర్రాల స్వారీ కోడిపందాలు, సోదమ్మ వంటివి సంక్రాంతి సంబరాలకు వచ్చిన వారికి కన్నుల విందుగా ఆనందాన్ని కలుగజేసాయి.ఈ సంక్రాంతి సంబరాలకు కర్ర సాము, పొట్టేలు విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన అతిధులు అందరూ మాట్లాడుతూ టీ కె విశ్వేశ్వర రెడ్డి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ మున్సిపల్ కాలనీ గ్రౌండ్ లో నిర్వహించే సంక్రాంతి సంబరాల కు ప్రతి ఒక్కరిని పిలిచి చేయడం చాలా అభినందనీయమని అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు పెట్టగా వాటిలో మొదటి విజేతగా నిలిచిన పి. సునీతకి ఐదు వేల రూపాయలు, రెండవ విజేతగా నిలిచిన డీ. లాస్యకి మూడు వేల రూపాయలు, మూడవ విజేతగా నిలిచిన ఏ. శ్రావణి కి రెండు వేల రూపాయలు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇచ్చినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కి, మాజీ గుడా చైర్మన్ గన్ని కృష్ణ కి, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మధు కి, పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బేగ్ కి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజుకి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు అమర్జహ బేగ్ కి, కేకే సంజీవరావుకి, గౌతమి జీవ కారుణ్య సంఘం మాజీ చైర్మన్ బర్రె కొండబాబు కి శాలువా కప్పి, మెమొంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. సంక్రాంతి సంబరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి విశ్వేశ్వర రెడ్డి సాంప్రదాయ వంటకాలైన అరిస, పోకుండా ఇచ్చినారు.టగాఫ్ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, డాన్స్ పోటీలు విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ, పీ.జీ. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మున్సిపల్ కాలనీ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా శ్రీ గోదాదేవి రంగనాథుని కళ్యాణం

ప్రజాభూమి, ప్రతినిధి – వి.ఆర్.పురం.



రెండోవ భద్రాద్రిగా పేరుగాంచిన, శబరి గోదావరి సంఘమ తీరమున శ్రీరామగిరి గ్రామంలో వెలసియున్న శ్రీసుందర సీతారామ చంద్రస్వామి కన్నుల పండువగా శ్రీ గోదాదేవి రంగనాథుని కళ్యాణ వేడుకలు బుధవారం అత్యంత కమనీయంగా నిర్వహించారు. మండలంలోని పరిశుద్ధ పుణ్యక్షేత్రం రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన గల శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా స్వామివారిని సుందరంగా అలంకరించి మేళ తాళాలతో మంగళ వాయిద్యాలుతో గ్రామంలోని మాడవీధుల్లో ఊరేగించుకుని స్థానిక స్వామివారి కళ్యాణ మండపంలో శ్రీ రంగనాథ గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు, వేద మంత్రాలతో, మంగళ వాయిద్యాలతో భక్తుల హర్షధ్వానాలతో అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. స్వామి అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదా రంగనాథుని కల్యాణ విశిష్టతను అర్చకులు వివరిస్తూ జీలకర్ర బెల్లం కన్యాదానం వేడుక అత్యంత కమనీయంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు, మాజీ చైర్మన్ ఆచంట శ్రీనివాసరావు, రేవు బాలరాజు, ప్రస్తుత కమిటీ సభ్యులు గోము సత్యనారాయణ, దివాకర్, గ్రామ పెద్దలు, స్తానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్, గుండిపూడి లక్ష్మణరావు, కమ్మ సిచ్చు సత్తిబాబు, ఆత్మకూరి కాంతారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతికి అద్దం పట్టిన సంక్రాంతి సంబరాలు

- మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ముగింపు వేడుకలు
- ఆకట్టుకున్న రంగవల్లులు– అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో భోగి పండుగ రోజైన బుధవారం అర్ధరాత్రి వరకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాల ముగింపు ఉత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఆరు రోజులుగా కొనసాగిన సంక్రాంతి సంబరాల ఉత్సవాలు అంబరాన్ని తాకాయి. స్థానిక బి.వి.ఆర్.ఎం. మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన మహిళల ముగ్గుల పోటీలు, కీర్తిశేషులు ఆడిటర్ కలిదిండి రామరాజు పేరిట జరిగిన ఎమ్మెల్యే కప్ జాతీయ స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ టోర్నమెంట్ పోటీలు అత్యంత వైభవంగా ముగిశాయి. ముగింపు వేడుకలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. పాలకొల్లు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి కుటుంబ సమేతంగా వేలాది మంది ప్రజలు సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరుకావడంతో ప్రాంగణం జనసంద్రంగా మారింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ సంబరాల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. మంత్రి రామానాయుడు ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆహ్వానం పలికారు. పల్లె వాతావరణంలో సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సంప్రదాయ కళారూపాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రామ దేవత, శ్రీవారి ఆలయం, శివలింగం, నంది వంటివి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మంత్రి నిమ్మల రామానాయుడు, ఆయన సతీమణి సూర్య కుమారి, కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ కుమార్, వియ్యంకుడు వియ్యపురాలు యిర్రింకి సూర్య సత్యనారాయణ, కరుణామణి దంపతులు కలిసి కుటుంబ సమేతంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రామ దేవత, శ్రీవారి ఆలయం, కళారూపాలను, ముగ్గులను సందర్శించారు. భోగిమంటను వెలిగించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, పిండి వంటల ప్రదర్శన, బొమ్మల కొలువు, చిన్నారుల ఉయ్యాలలు, కోలాటం, జానపద కళలు, రోకలి–తిరగలి, పల్లె ఇల్లు, ధాన్య రాశులు, రచ్చబండ, వ్యవసాయ పరికరాలు, పశుపక్ష్యాదులు వంటి అనేక పల్లె జీవన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సందర్శకులు సెల్ఫీలతో సంబరాన్ని మరింత పెంచారు. మంత్రి రామానాయుడు తోనూ పెద్ద సంఖ్యలో సెల్ఫీలు దిగారు.



### ఆకట్టుకున్న రంగవల్లులు

ప్రాంగణమంతా రంగురంగుల ముగ్గులతో కనువిందు చేసింది. మహిళలు, యువత వివిధ వర్ణాలతో అందంగా తీర్చిదిద్దిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన మహిళలు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతిగా కొరు జలదుర్గ ఎల్ఈడి టీవీ, ద్వితీయ బహుమతిగా దాడి భీమేశ్వరి దుర్గ ఫ్రిజ్, మూడు నుంచి 10 వరకు వరుసగా చింతా నాగేశ్వరి, ఆడారు లక్ష్మీ దుర్గ, గంటా నాగమణి, చెల్లింపుల శ్రీ నాగలక్ష్మి, మామిడిశెట్టి దుర్గాభవాని, పితాని ఓంకార విద్య, కొండేటి జ్యోతి, గుడిమెట్ల బాల గాయత్రీలు బహుమతిగా గ్రైండర్‌లు అందుకున్నారు. చిన్నారులతో పలు సాంస్కృతిక



కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. చివరగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు.

# కాకినాడ క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా భోగి సంబరాలు

పండుగల విశిష్టతను భవిష్యత్ తరాలకు చాటే కార్యక్రమాలు ఎంతో అభినందనీయం : రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలలో భాగమైన పండుగల విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియజేసే దిశగా క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. కాకినాడ నగరంలోని వివేకానంద పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి సంబరాలు ఘనంగా జరిగాయి.భోగి పండుగను పురస్కరించుకుని వివేకానంద పార్కు అంతటా రంగురంగుల ముగ్గులు, పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించే సెట్లు ఏర్పాటు చేసి, సంప్రదాయ బోగి మంటను వెలిగించారు. ఈ కార్యక్రమం క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ చైర్మన్ బోడా ఆనంద్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు నాగజ్యోతి దంపతులు హాజరు కాగాగౌరవ అతిథిగా గ్రంధి బాబ్జిలు హాజరయ్యారు.అతిథులు ముందుగా పార్కులో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ సభ్యులు సంప్రదాయ హిందూ వేషధారణలో పురుషులు పంచెలు, కండువాలు, మహిళలు పట్టు చీరలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. బోగి మంటను సొసైటీ చైర్మన్ బోడా ఆనంద్, టైటాన్ నగేష్, నమన రమేష్ కలిసి వెలిగించారు. చిన్నలు, పెద్దలు కుటుంబ సమేతంగా హాజరై సంప్రదాయ బోగి పిడకలను మంటల్లో వేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మహిళలు, పురుషులు డాండియా నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పార్కులో ఏర్పాటు చేసిన పెట్ షోలో పిల్లులు, కుక్కలతో పాటు పాములు, పుంగనూరు ఆవుల గుర్రాలు, చిలక జోశ్యం, గంగిరెద్దులు, హరిదాసులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా అప్యాయంగా పలకరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ కాకినాడ జిల్లా వాసులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మన సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలియజేసే విధంగా క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమన్నారు. తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చేయన్ని ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ నగేష్, సెక్రటరీ రామానుజం, సభ్యులు రాజారపు మహేష్, కంతేటి కాశీ, ప్రసాదరెడ్డి, చోడవరపు మూర్తి, రావు స్వామి, అద్దేపల్లి రంగా, చోడే అనీల్, అప్పారెడ్డి, యాక్స్ అండ్ యాక్స్ సతీష్, ప్లీడర్ ప్రభాకర్, రైస్ షాప్ చౌదరి, విశ్వా, ఎస్.కె. అహ్మద్, నామన రమేష్, వాకర్స్, మహిళలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా భాను వ్యవహరించారు.

## భక్తిశ్రద్ధలతో భోగి పండుగ



ప్రజాభూమిప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా భోగి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయమే మహిళలు తమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి వాటి మధ్య గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి పసుపు, కుంకుమ, పూలతో అలంకరించగా, కుటుంబ సమేతంగా సమీపంలోని దేవాలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి సందర్భంగా గ్రామాల్లో భోగిమంటలు ఏర్పాటు చేసి పాతదాన్ని విడిచిపెట్టి కొత్తదాన్ని స్వీకరించాలనే సంప్రదాయ భావనను చాటుతూ, చలికాలంలో ఆరోగ్యానికి మేలు చేసే ఈ మంటలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. మరోవైపు చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఎదగాలని పెద్దలు ఆశీర్వదించగా, మొత్తం మీద ఆగిరిపల్లి మండలంలో భోగి పండుగ సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆనందోత్సాహాలతో కొనసాగింది.

# ఇంద్రపాలెంలో భోగిమంటల్లో మోడీ తెచ్చిన జిరామ్ జి పథకం పేపర్లు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

2005 మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికులకు పేదలకు ఉపాధి కల్పిస్తే,అటువంటి చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. వికసత్ భారత్ జి రాంజీ పేరుతో 2025 డిసెంబర్ నెలలో కొత్త ఉపాధి పథకాన్ని పార్లమెంట్ ఆమోదించిందని, ఈ చట్టం పేదలకున్న ఉపాధి హక్కు తొలగించిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు విమర్శించారు ఈరోజు ఉదయం ఇంద్ర పాలెం లో బోగి మంటల్లో మోడీ తెచ్చిన జిరాంజీ పథక ప్రతులను ఆయన దగ్ధం చేశారు. మోడీ తెచ్చిన చట్టంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచామని ప్రచారం చేసుకుంటున్నారని, వ్యవసాయ కార్మిక సంఘాలు,వామపక్ష పార్టీలు 100 రోజులు పనిని 200 రోజులకు పెంచాలని రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే రోజు వేతనం పెంచలేదని ఆయన విమర్శించారు. వంద రోజులు పని ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వం 40 రోజులు 50 రోజులు పని చెప్పారని అటువంటిది పేరుకి 125 రోజులు పెంచిన వ్యవసాయ కార్మికులకు పేదలకు పెద్దగా ఒరిగేది ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర బిజెపి మంత్రులు, రాష్ట్రంలో టిడిపి,వైసిపి నాయకులు, భూస్వాములు పెద్ద గోల చేస్తున్నారని వీరి ఒత్తిడికి తలవొగ్గి మోడీ చట్టంలో 60 రోజులు పనులకు విశ్రాంతి ఇచ్చారని ఇది పెద్ద దుర్మార్గమని ఆయన తీవ్రంగా విమర్శించారు మోడీ తెచ్చిన జి రాంజీ పథకాన్ని రద్దు చేసే వరకు వ్యవసాయ కార్మికులు పేదలు , పెద్ద ఎత్తున పోడాలని తిరిగి 2005 ఉపాధి హామీ చట్టాన్ని పునరుదించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .సామాజిక న్యాయ సాధన



సమితి కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు అయితా బత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి గద్దెనెక్కిన మొదలు దళితులపైన పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని కాకినాడ జిల్లాలో దాడులు జరుగుతూ ఉంటే అధికారులు పెద్దగా పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు బిజెపి మతోన్మాదపాలన పోతే తప్ప ఈ దేశం బాగుపడదని ఆయన తీవ్రంగా విమర్శించారు . మహిళా సంఘం జిల్లా మాజీ కార్యదర్శి వాసంశెట్టి కుమారి డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వి చంద్రరావు ఉపాధి కూలీలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న వారందరికీ చంద్ర రావు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల మోముల్లో ఆనందమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

భోగి మంటలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం



దేశానికి అన్నం పెట్టే రైతన్న మోముల్లో చిరునవ్వు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. భోగి పండుగ సందర్భంగా స్థానిక వి ఎస్ ఎం కళాశాల ప్రాంగణంలో మంత్రి సుభాష్ తన కుటుంబ సమేతంగా భోగి మంటలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ విశిష్టతను వివరిస్తూ భోగి అనేది పాతను విడిచిపెట్టి కొత్త ఆశయాలతో ముందుకు సాగేందుకు ప్రతీకగా నిలిచే పండుగ అని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయానికి ఆధారమైన ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతుల కష్టానికి గౌరవం తెలిపే పండుగగా భోగి ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. మన సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవాలని, భోగి మంటలు చెడు అలవాట్లను, నిరాశను దహనం చేసి, కొత్త ఆశలు, సంతోషం, శుభఫలితాలను ఆహ్వానించే సంకేతమని మంత్రి వివరించారు. మన ఆచార వ్యవహారాలు సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. మకర సంక్రాంతి ప్రత్యేకతను చాటి చెప్పే హరిదాసు కీర్తనలు, చిలక జోస్యం, కోయదొర, పిట్టలదొర, డూడూ బసవన్నలు, రంగవల్లులు, గాలిపటాలు, పిండి వంటలు, సాంప్రదాయ కోడిపందాలు, గోదావరి జిల్లాలకు ప్రత్యేకతగా అభివర్ణించారు. ఈ భోగి పండుగ ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నింపాలని, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

గురువారం 15, జనవరి 2026


## మొగల్లమూరులో చింతా అనురాధ నివాసం వద్ద ఘనంగా భోగి సంబరాలు

**ప్రజాభూమి ప్రతినిధి, - అల్లవరం**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ జీవో కాపీలను భోగి మంటల్లో వేసిన అనురాధ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు, భోగి పండుగ సందర్భంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రభుత్వ జీవో కాపీలను మొగల్లమూరులోని తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటల్లో వేసి, వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ సందర్భంగా అనురాధ ప్రజలకు భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనుకు గౌతమీ గారు, సర్పంచ్ లు రాపాక విజయలక్ష్మీ గారు, బర్రె సీతారత్నం గారు, రాయుడు విష్ణు గారు, మద్దా వినోద్ రావు గారు, కాశి చిరంజీవి గారు, కోరుకొండ చిట్టిబాబు గారు,



గోగు కృష్ణవేణి గారు, కొనుకు బాబూరావు గారు, బొంతు సత్యనారాయణ గారు, గోగు రామకృష్ణ గారు, కటాడి ఏసుబాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాంతులతో సంక్రాంతి పండుగను ప్రజలంతా ఘనంగా నిర్వహించుకోవాలి

### ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజాభూమిప్రతినిధి - ఏలూరు**

చెడును పారద్రోలి మంచి మనసులతో ప్రజలంతా నూతన కాంతులతో సంక్రాంతి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభిలాషించారు. ఇదేక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయని ఆయన పేర్కొన్నారు. ఏలూరు నగర సంక్రాంతి సంబరాలను శనివారపు పేటలో బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. రంగవల్లుల పోటీలు, కోలాట నృత్యాలు, సంప్రదాయ కోడిపందాలు, ఎడ్లబండ్లు, గంగిరెద్దుల విన్యాసాలతో ప్రాచీన తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించిన ఈ వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, మాజీ మంత్రి మాగంటి బాబు, పద్మవల్లి దేవి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈక్రమంలో సంబరాలు జరిగిన ప్రాంతానికి గ్రామీణ వాతావరణాన్ని



తలపింపచేసే తరహాలో ఎడ్ల బండిపై చేరుకున్న ఎమ్మెల్యే చంటి దంపతులకు,,, టిడిపి నాయకులు, ప్రజలు పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం పండుగ సంబరాలకు నాందిపలుకుతూ భోగి మంటను వెలిగించారు. రంగవల్లులను తిలకించారు. సరదాగా కొద్దిసేపు డింకీ కోడిపందాలు వేసి అందర్నీ ఉత్సాహపరిచారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తోన్న మంచికి అందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన,,, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రభుత్వాధినేతల బాధ్యతలో సమిష్టిగా పాలుపంచుకోవాలని సూచించారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, పార్టీ జిల్లా మీడియా కో- ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, కో- ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, నాయకులు బెల్లపుకొండ కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరు వాణిశ్రీ, మోటేపల్లి చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి శ్రీనివాస్, డివిజన్ ఇంచార్జిలు కడియాల విజయలక్ష్మి, చేకూరి గణేష్, సోమిశెట్టి రాము, లంక రాజబాబు, మందపల్లి అబ్రహం పాలస్,కామిడి రమేష్, వివిధ హోదాలో ఉన్న కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పాత పూచిరాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపిన ఎస్సై నవీన్ కుమార్
- సాంప్రదాయ క్రీడలు ఎంతో సంతృప్తినిచ్చాయని కొనియాడిన ఎస్సై



**ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు**

వేలేరుపాడు మండలంలోని పాతపుచెరాల గ్రామంలో సంక్రాంతి పండగ వేడుకలు భోగి పండుగ రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎస్సై నవీన్ కుమార్ ను గ్రామస్తులు ఆహ్వానించడంతో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ, కనీస రహదారి సౌకర్యం లేని పాత పూచిరాల గ్రామంలో రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులంతా ఒక్క తాటిపై నిలిచి సాంప్రదాయ క్రీడలను ఇంత వైభవంగా నిర్వహించటం తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ విధమైన సాంప్రదాయ క్రీడల వలన యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత శిఖరాలలో అధిరోహించేందుకు సుగమం అవుతుందన్నారు. ఈ విధమైన కార్యక్రమానికి తనను ఆహ్వానించటం ఎంతో సంతృప్తి ఇచ్చిందని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు నిర్వహించిన ఆటపాటల్లో పాల్గొన్నారు.

## ఓడలరేవు సముద్ర తీరంలో కైట్ ఫెస్టివల్ కు హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి,



**ప్రజాభూమి ప్రతినిధి,- అల్లవరం**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు సముద్ర తీరంలో జరిగిన కైట్ ఫెస్టివల్ కు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు ఏర్పాటు చేసిన పతంగులను చిన్నారులకు పంపిణీ చేశారు. సముద్ర తీరంలో పర్యాటకులు తగు జాగ్రత్తలు తీసుకుని పండుగను జరుపుకోవాలని ఎంపీ హరీష్ బాలయోగి కోరారు,

## మోరంపూడి జంక్షన్ వద్ద హెల్మెట్ అవగాహన కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం నగరంలోని మోరంపూడి ట్రాఫిక్ జంక్షన్ వద్ద జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను స్వచ్ఛందంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. హెల్మెట్ వినియోగంతో ప్రాణనష్టం నివారించవచ్చని ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు ప్రజలకు వివరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి.హెచ్. సంపత్ కుమార్, జి. రామ్ నారాయణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు, పి.వి.వి. సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

### భోగి వేడుకల్లో మంత్రి శ్రీనివాస్ వర్మ



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమగోదావరిలో జరిగిన సంక్రాంతి పండుగ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఉదయాన్నే పిల్లలు,పెద్దలు, ప్రజాప్రతినిధులు, భోగి మంటలు వేసుకుని భోగి పండుగ వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలో పాలకొల్లు స్కూల్ ఆవరణలో సంక్రాంతి పండుగ వేడుకలు కన్నుల పండుగ నిర్వహించారు. జిన్నూరు క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన భోగి పండుగ వేడుకల్లో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి పద్మారావు, యు కబర్ది, కె. వి కృష్ణ వర్మ, డి టి డి సి బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతిలో సంక్రాంతికి అత్యంత విశిష్టత

- భోగి మంటలు వేసిన ఎమ్మెల్యే శిరీషా దేవి
- తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్.
- కింద్రలో ముగ్గుల పోటీలు బహుమతులు ప్రధానం చేయనున్న ఎమ్మెల్యే మిర్యాల శిరీషా



**ప్రజాభూమి ప్రతినిధి - రాజువొమ్మంగి**

సంక్రాంతి పండుగ ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైన పండుగ కాదని చాలా విశిష్టత గల పండుగ అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం కింద్రలో బుధవారం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో భోగి పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సంక్రాంతి ప్రకృతితో ముడిపడిన పండుగ అన్నారు. ఇది కేవలం మతానికి మాత్రమే అన్వ యించ కూడదని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సూర్యుని చలనం, ఋతువుల మార్పు, పంట కోత పూర్తయ్యే సమయాన్ని ఆధారంగా చేసుకున్న ప్రాచీన భారత దేశపు వ్యవసాయ కాల సంస్కృతితో ముడిపడినట్లు పేర్కొన్నారు. ఆదికాలంలో ఇది కేవలం పంట ముగిసిన సమయాన్ని గుర్తించే సహజ సూచికగా ఉండేదన్నారు. అది కాస్త క్రమంగా పంటలు చేతికి వచ్చిన అనంతరము విశ్రాంతి, సామూహిక భోజనాలు, కుటుంబ గ్రామ ఆచారాలుగా మారిందన్నారు. దీనిలో భాగంగా మొదటి రోజు జరుపుకునే భోగి పండుగ శుభ్రతకి చిహ్నంగా అంటే పాతదాన్ని వదిలేయడం అనే విధానంతో భోగి మంటలు వేస్తారని పేర్కొన్నారు.అలాగే కనుమ(పశువులకు గౌరవం) వంటి ఆచారాలు వ్యవసాయ జీవన అవసరాల నుంచే పుట్టినట్లు చరిత్ర చెబుతుందన్నారు. దేశవ్యాప్తంగా పేర్లు వేరైనా మూలం ఒక్కటేనని పంటకోత ముగిసిన ఆనందకాలంలో దీనిని నిర్వహించడం శుభపరిణామన్నారు. పలు ప్రాంతాల్లో (సంక్రాంతి, పొంగల్, లోహ్రీ, బిహు మొదలైనవి)గా జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రాంతీయ తేడాలు తప్పా దీనిని అన్ని చోట్లా అంగరంగ వైభవంగా పెద్ద పండుగగా పిలుచుకోవటం జరుగుతుందన్నారు. వీటిలో భాగంగా పంట పని పూర్తైన తర్వాత గ్రామీణ వినోదంగా ఏర్పడ్డ సామాజిక సంస్కృతిలో భాగంగా పలు సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం మన సంస్కృతి అన్నారు.దీనిని అందరూ సంప్రదాయం ప్రకారం ఘనంగా జరుపుకోవాలని కోరారు. అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన వారికి కనుమపండుగ రోజు ప్రథమ బహుమతి 15,000 రూపాయలు, ద్వితీయ బహుమతి 10,000 రూపాయలు తృతీయ బహుమతిగా 5000 రూపాయలు చొప్పున ఆమె అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కేసిరెడ్డి శివ, తెదేపా నాయకులు పోతల చిట్టిబాబు అలియాస్ వెంకటరావు, చిట్టి సుబ్బారావు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో కింద్ర యువత పాల్గొన్నారు.

## దానం చేయడం మన కర్తవంగా భావించాలి



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

మనిషిగా పుట్టినందుకు తోటి మనిషికి దానం చేయడం మన కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ భావించి సహాయ పడాలని ప్రవాస ఆంధ్రులు కంచర్ల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు, నూతన వస్త్రాలను పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానం చేయడం అమితానందాన్ని కలిగిస్తుంద న్నారు .మన ఎదురుగా ఎవరైనా కష్టాలలో ఉన్నప్పుడు మనం వారికి సహాయం చేయగలిగిన స్థితిలో ఉంటే తప్పకుండా చేయూత నివ్వాలన్నారు. గ్రంధాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నూతన వస్త్రాలు, నిత్యవసర సరుకులు సమకూర్చిన కంచర్ల సత్యనారాయణ సేవాతత్పరత అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ,సత్య, రేలంగి బాపిరాజు, రాజా పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం మన పండుగలు అని అన్నారు. తరతరాలుగా ఆనందాన్ని పంచుతున్న సంక్రాంతి ఆబాల గోపాలానికి ఆనంద పర్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సూర్యనారాయణ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలతో రూపొందించిన సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

### సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి. బేబీ రాణి జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషు బాబ్జి



**ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ**

కాకినాడ కచేరిపేట సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ను సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి కచేరిపేట సిఐటియు కార్యాలయం నందు ఆవిష్కరించారు. వివిధ సామాజిక అంశాలపై ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్ కు ప్రకటనలు ఇచ్చి కార్మిక ఉద్యమానికి సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ, ఇటీవల విశాఖలో జరిగిన సిఐటియు జాతీయ మహాసభలకు ఆర్థిక సహకారం అందించి విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, నక్కెళ్ళ శ్రీను, కామేశ్వరి, చెక్కల వేణి, అభ్యుద్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠినచర్యలు

### కాకినాడ జిల్లా రవాణా శాఖ అధికారి కే. శ్రీధర్

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ కఠినచర్యలు చేపట్టిందని జిల్లా రవాణాశాఖ అధికారి/ కమిషనర్ తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టిజిఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఫేర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్ టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24x7 హెల్ప్ లైన్ నెంబర్ 92816 07001ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు




జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన (5సంఖ్య ) బస్సులపై కేసులు నమోదు చేసి 50,000 రూపాయలు జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన (27బిసంఖ్య) బస్సులపై కేసులు నమోదు చేసి1,00,000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ జిల్లా రవాణా శాఖ అధికారి కె.శ్రీధర్ తెలిపారు.

# జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ గర్ల్స్ టీమ్‌కు కాంస్య పతకం

## కానిస్టేబుల్ యాండ్ర గౌతమ్ కృషిని అభినందించిన ఎస్పీ రాహుల్ మీనా

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

పంజాబ్ రాష్ట్రం, ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ వేదికగా జనవరి 2 నుండి 6వ తేదీ వరకు జరిగిన 29వ జూనియర్ జాతీయ స్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ గర్ల్స్ టీమ్ అద్భుత ప్రదర్శన కనబర్చి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ జట్టుకు కోచ్‌గా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ యాండ్ర గౌతమ్ వ్యవహరించారు.చాలా ఏళ్ల విరామం తర్వాత గౌతమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర జట్టు జాతీయ స్థాయిలో పతకం సాధించడం విశేషం. ఇప్పటికే అనేకసార్లు జాతీయ స్థాయి కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉన్న గౌతమ్, తన శిక్షణతో జట్టును విజయపథంలో నడిపారు.పోలీస్ క్రీడల్లో 'హ్యాట్రిక్ల విజేత గౌతమ్ జట్టు పతకం సాధించింది.శాంతిభద్రతల పరిరక్షణలో ఉంటూనే, క్రీడా రంగంలో గౌతమ్ అసాధారణ ప్రతిభను చాటుతున్నారు. ఆల్ ఇండియా పోలీస్ సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్‌లో ఆయన వరుసగా మూడు సార్లు పతకాలు సాధించి హ్యాట్రిక్ నమోదు చేశారు.2023: పంజాబ్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకం,2024: మహారాష్ట్రలో జరిగిన పోటీల్లో కాంస్య పతకం, 2025: హర్యానాలో జరిగిన పోటీల్లో కాంస్య



పతకం.సాధించారు.జాతీయ స్థాయిలో కోచ్‌గా రాణించి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన యాండ్ర గౌతమ్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు గౌతమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూవిధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే పోలీసులు, క్రీడల పట్ల మక్కువ చూపి జాతీయ స్థాయిలో కోచ్‌గా రాణించడం, పతకాలు సాధించడం గర్వకారణం. గౌతమ్ సాధించిన ఈ విజయం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని ఎస్. పి. రాహుల్ మీనా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ వెంట ఆర్.ఐ. (అడ్మిన్) కోటేశ్వరరావు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు.



**ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు**

ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం ఉలుమూరు గ్రామంలో పాఠశాల ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల్లో కుర్చీ ఆట స్పూను ఆట రంగవల్లులు తదితర ఆటల్లో గెలుపొందిన విజేతలకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మడివి శ్రీదేవి మాజీ ఎంపీటీసీ మడకన్ సీతమ్మ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని వంటింటికి మాత్రమే పరిమితం కాకుండా బాహ్య ప్రపంచంలో జరిగే అనేక క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో మెలకువ చూపాలని మహిళలు చైతన్యవంతులు కావాలని ఆల్ ఇండియా మహాసభలకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీతమ్మ గొర్రె మీనా విఆర్ పురం మండలం నుండి దారమ్మ, గిరిజన సంఘం నాయకులు కారం నాగేష్ ,మడకం ప్రత్యూష, రమ్య తెల్లం విజయ,కారం లక్ష్మీ శ్యామల దుర్గ ,కలుముల భవాని తదితరులు పాల్గొన్నారు.

# భోగి మంటల్లో వీబీజీ రామ్ జీ చట్టం ప్రతుల దగ్ధం!

**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం**

మండలంలోని ముల్కనపల్లి పంచాయతీలో గల ములకలపల్లి శాఖ ఆధ్వర్యంలో వీబీ జీ రామ్ జీ చట్టం ప్రతులను ప్రింట్ తీసుకొని, నిరసనగా వాటిని భోగి మంటల్లో బుధవారం దగ్ధం చేశారు. శాఖ కార్యదర్శి బంగారు ప్రసాద్ మాట్లాడుతూ న్యూఢిల్లీ కేంద్ర ప్రభుత్వం 20 ఏళ్లుగా అమల్లో ఉన్న 2005 నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ( ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ) లో సమూల మార్పులు చేసి, దాని స్థానంలో కొత్తగా "వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) 2025" (



విబిజి రామ్ జి) చట్టాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే, పథకం పేరు నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం, నిధుల కేటాయింపులో మార్పులు చేయడంపై ప్రభుత్వం కొత్తగా తెచ్చిన వీబీ జీ రామ్ జీ చట్టం ప్రతులను ప్రింట్ తీసుకొని, నిరసనగా వాటిని భోగి మంటల్లో దగ్ధం చేశారు. జనవరి 14, 15 తేదీలలో జరుపుకునే సంక్రాంతి/భోగి పండుగ వేళ ఈ ప్రతులను తగలబెట్టి తమ నిరసనను తెలియజేశారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ పేరుతో ఉపాధి హామీని కొనసాగించాలని, ఈ చట్టం ద్వారా పని దినాలను 100 నుండి 125కి పెంచుతున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని, గాంధీ పేరు తొలగించడం సముచితం కాదని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సవల మారయ్య, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం చెప్పినా.....బేఖాతర్

## కోడిపందాలు ఆపేదే లేదు అంటున్న బరులు....

**ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ**

ఎవరేమి చెబితే మాకేంటి మా ఇష్టం మాదే మెము చేసేదే చట్టం మేము చెప్పింది ఎవరైనా ఆచరించాల్సిందే అంటూ విర్రవీగుతున్న కోడిపందాల బరులు... కోడిపందాలు ఆడకూడదని హైకోర్టు ఆదేశాలిచ్చిన చింతూరు డివిజన్ ఐటిడీ పీఓ పేపర్ న్యూస్ ద్వారా తెలియపరిచిన ఏఎస్పి సిఐ ఎస్ఐ ముగ్గురు కలిసి పత్రిక ప్రకటన ఇచ్చి ప్రజలకు తెలియజేసిన ఆగని కోడి పందాల బరులు ఎక్కడో తెలుసా రంపచోడవరం నియోజకవర్గం పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని చోడవరం



గ్రామంలో అలాగే పురుషోత్తపట్నం గ్రామంలో మెయిన్ రోడ్ లో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎవరేం చెప్పినా మీ వినం మా ఇష్టం మాదే అంటూ అంగరంగ వైభోగంగా మొదటి రోజే మొదలవుతున్న కోడిపందాల బరులు సిద్ధం నేనంటూ నేను అంటున్న పురుషోత్త పట్నం చోడవరం గ్రామాలలో కోడి పందాల బరులు దీన్ని అదుపు చేసే అధికారులు లేరా డ్రోనులతో చెకప్ చేస్తామన్నారు ఇంతవరకు ఏ చర్యలు తీసుకోకపోవడం ఆశాస్పదంగా ఉంది ఇకనైనా ఏ ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ యానం గోవా బీచ్ లో సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు

**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**

భారతీయ సంస్కృతి, రైతుల కృషికి గౌరవం తెలిపే పండుగగా కుటుంబ సమైక్యతను చాటే మహత్తర పర్వదినంగా సంక్రాంతి పండుగకు విశిష్ట స్థానం ఉందని స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని ఎస్ యానం బీచ్ నందు ఆంధ్ర గోవా కోకో బీచ్ లో జనవరి 14, 15, 16 తేదీల్లో సంక్రాంతి సంబరాలను స్థానిక శాసనసభ్యులు ఆనందరావు ఆర్డీవో కే మాధవి జిల్లా పర్యాటక అధికారి అన్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనస భ్యులు ప్రసంగిస్తూ మూడు రోజుల సంక్రాంతి పండుగను కన్నుల పండుగగా బీచ్ నందు నిర్వహించు కోవాలన్నారు. జిల్లా అధికారుల పర్యవే క్షణలో ప్రభుత్వ వ్యవసాయ ఉద్యాన తదితర స్టాల్స్ తో పాటుగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన వివిధ పోటీలను ఫుడ్ స్టాల్స్,రెస్టారెంట్లు ప్రారం భించారు, లక్షలాది మంది పర్యాటకులు పాల్గొనేలా బీచ్ ను అలం




కరించడం జరిగింద న్నారు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలి పారు,సాంస్కృతిక కార్య క్రమాలు, ముగ్గులు స్థానిక వంటకాలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమ య్యాయన్నారు ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో జనవరి 14 నుంచి 16 వరకు ఘనంగా నిర్వహించబడే సంక్రాంతి సంబరాలకు స్వాగతం పలికారు.ఎస్. యానం నందు గల సుందరమైన గోవా కోకో బీచ్ ప్రాంగణం లో నిర్వహించబడుతున్న సంక్రాంతి సంబరాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. సంక్రాంతి అనేది మన భారతీయ సంస్కృతికి ప్రతీక. రైతుల ఇలాంటి పండుగలను ప్రజలతో కలిసి, ప్రకృతి సోయగాల మధ్య జరుపుకోవడం మన సంప్రదాయాలకు మరింత అందాన్ని చేకూరుస్తుందన్నారు. ఆర్డిఓ కే మాధవి ప్రసంగిస్తూ గోవా కోకో బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలలోని ఈ తరహా సంబరాలు స్థానికంగా నిర్వ హించడం ద్వారా మన జిల్లాలోని పర్యాటక అవకాశాలను విస్తరించడంతో పాటు, స్థానిక కళాకారులకు, యువతకు,స్వయం ఉపాధి వర్గాలకు మంచి అవకాశాలు కలుగుతా యన్నారు పర్యాటక పరంగా జిల్లా అభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు.ఈ సంబరాల్లో భా గంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్ర మాలు, ఈ సంబరాలలో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నా నన్నారు.ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవి తంలో సుఖసంతోషాలు, ఆరోగ్యంగా ఉండాలంటే ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు, ఈ కార్యక్ర మంలో జిల్లా పర్యాటక అధికారి అన్వర్ ఉద్యాన అధికారి బివి రమణ వ్యవసాయ అధికారి వెంకట రామారావు వివిధ శాఖల సిబ్బంది కూటమి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## చినార్కూర్ గ్రామంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు



**ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం**

మండలంలోని చినార్కూరు గ్రామంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయని ఈ సంక్రాంతి సంబరాల్లో మొదటి రోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ ను ప్రారంభించిన గ్రామ పటేల్ పాయం పెద్ద పాపారావు చిచ్చడి పాపారావు అలాగే చచ్చాడు బాబురావు మాస్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి యువత మద్యం గంజాయి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి నడవడికతో ఉండాలని యువతకు దిశా నిర్దేశం చేశారు అనంతరం నిర్వహణ కమిటీ వారు కుంజా.అనిల్, చిచ్చడి నాగరాజు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలు ప్రతి సంవత్సరం యువతను ప్రోత్సహిస్తూ జూదాలు కోడిపందాలు లాంటి వాటి జోలికి వెళ్లొద్దని ఊర్లోనే పండగను ఇంట్లోనే జరుపుకుందామని సంక్రాంతికి స్కూలు కాలేజీల నుండి సొంత ఊర్లకు వచ్చి ఈ పండుగను ఘనంగా నిర్వహించాలని ఉద్దేశంతో ఈ సంబరాలు ప్రత్యేక ముగ్గుల పోటీలు విలువిద్య కుర్చీ ఆటలు కబాడీ రన్నింగ్ వంటి ఇతర పోటీలు పిల్లలకు మహిళలకు పెద్దలకు అందరికీ నిర్వహిస్తామని కనుమ రోజు సాయంత్రం అందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఈ గ్రామ అల్లుళ్లు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ముళ్ళపూడి వారింట సంక్రాంతి సందడి



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మండలంలోని పైడిమెట్ట ఎత్తిపోతల పథకం నీటి సంఘం అధ్యక్షులు, టీడీపీ నాయకులు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి గృహంలో స్వంత ఇంటి కుటుంబాలు 100 మంది కలిసి మూడు రోజుల పాటు సంక్రాంతి వేడుకలను వినూత్నంగా చేపట్టారు. పల్లె టుళ్ళు నుండి పట్టణాలకు తరలి పోతున్న నేపథ్యం లో మన సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోయే స్థితిలో, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను చాటి చెప్పేలా పండుగ సమయం లోనైనా అందరూ కలిసి పాల్గొనే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటున్నామని రామచంద్రం పేర్కొన్నారు. కొన్ని కుటుంబాల వారైతే విదేశాలకు వెళ్లి సెటిల్ అయిన కుటుంబాల సంఖ్య కూడా బాగా పెరుగుతోందని, వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆత్మీయ బంధువుల ను ఈ వేడుక కు ఆహ్వానించామని తెలిపారు. రామచంద్రం అల్లుడు కూచిపూడి కోటేశ్వరరావు పర్యవేక్షణ లో కుటుంభం సభ్యులు అంతా మూడు రోజుల పాటు ఆటల పోటీలు, బంధుమిత్ర సత్కారాలు నిర్వహిస్తామని తెలిపారు. భోగి రోజున భోగి మంటలు, రంగ వల్లులు నిర్వహించారు. అంతరించిపోతున్న కుటుంబ వ్యవస్థ ఘనతను చాటి చెప్పేలా సంక్రాంతి పండుగ వేడుకలను ప్రతీ ఇంటా నిర్వహించాలని కోరారు. రామచంద్రం బంధువర్గం కూచిపూడి కోటేశ్వరరావు, ముళ్ళపూడి ప్రభాకర్, ముళ్ళపూడి శ్రీకాంత్, ముళ్ళపూడి సుధాకర్ తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి ఉత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

శ్రీ గోదాదేవి, శ్రీ రంగనాధుని కల్యాణం ఉత్సవం మండల కేంద్ర మైన తాళ్లపూడి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. గ్రామం లోని గుండు బోగుల ఆదినారాయణ సోదరుల కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి ఏటా భోగి రోజున ఈ కళ్యాణ ఉత్సవాన్ని



సాంప్రదాయం గా చేపడుతున్నారు. నామన పరమే శ్వరరావు, జడ్డు శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు వుత్సవాన్ని దర్శించుకున్నారు. అర్చకులు చక్రవర్తి, మదన్, పెద్దిన్టీ శ్యామ్ పూజాకార్యక్రమాల ను నిర్వహించారు.

## షరా మామూలే.., బరిలో ఎగిరిన కోళ్లు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

సంక్రాంతి పండుగ సందర్భం లో షరా మాములే అన్న మాటే విన బడింది. సంక్రాంతి కి ముందుగా కోడిపందాలు, జూదాలు వంటి వ్యతిరేక కార్యక్రమాలు నిషేధం, అనే హెచ్చరికలు చేయటం, మూడు రోజులు పాటు ఏ ఆంక్షలు లేకుండా అన్ని కార్యక్రమాలు యధావిధిగా నిర్వహకులు కోరుకున్న విధంగా నే జరగటం విశేషం. ఎక్కడికక్కడ కొడిపంధాల బరులు, వాటి అనుబంధ కార్యక్రమాలు లల్లాయి గుండు, కోతాట, కోడి మాంసల విందులు, మద్యం తీసుకునే చిత్రాలతో పాటు, భారీగా డబ్బులు చేతులు మరే సంఘటనలు కోకొల్లలు గా దర్శనమిస్తూనే ఉన్నాయి. గత సంవత్సరం బుల్లెట్లు ప్రయిజ్ పోలవరం మండలం నుండి తాళ్లపూడి మండలాన్కికి పాకింది. కాగా రెండు బుల్లెట్లు, ఒక కారు కూడా పందెం బరి లో కి చోటు చేసుకున్నాయి. యధా ప్రకారం జరిగిన సంక్రాంతి సందడి లో భారీగా నగదు చేతులు మారింది.కాగా సాంప్రదాయ బద్ధం గా కత్తులులేని కోళ్ళతోనే పందాలు వేసుకోవాలని, సంప్రదాయాలను కొనసాగించండి అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మలకపల్లి సొసైటీ చైర్మన్ జొన్నలుగడ్డ చౌదరి లు పందాల బరులు అన్నిటినీ ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. తాళ్లపూడి మండలం లో పందాల బరులు జనంతో కళకళ లాడయి.

# వాడపల్లిలో గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న 2వేల మంది పెళ్ళికాని యువతి, యువకులు.
- భక్తుల కోరికలు నెరవేర్చే దివ్య వేడుకగా వాడపల్లి ఖ్యాతి.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం - ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం ఈ ఏడాది కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఏటా ఫాల్గుణ మాసంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ కళ్యాణం రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. గోదాదేవి సమేత రంగనాథ స్వామివారి కళ్యాణాన్ని వైదిక మంత్రోచ్చారణల మధ్య అర్చకులు కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకీలో మేళ తాల వాయిద్యాల మధ్య ఆలయ కల్యాణ వేదిక వద్ద కు తీసుకు వచ్చి, పుష్పాలంకరణ, విద్యుద్దీపాల అలంకరణలతో మండపాన్ని సర్వాంగసుందరంగా



ముస్తాబు చేశారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా భక్తులు "గోవిందా.. గోవిందా" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ కళ్యాణానికి ఒక ప్రత్యేక విశిష్టత ఉంది. వివాహం కావాల్సిన యువతీ యువకులు ఈ కళ్యాణంలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటే, వారు కోరుకున్న వ్యక్తితో వివాహం తప్పకుండా జరుగుతుందనే అపార నమ్మకం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ నమ్మకంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల నుంచి కూడా సుమారుగా 2 వేల మంది యువతీ యువకులు హాజరై స్వామివారిని ప్రత్యేకంగా పూజించారు. అలాగే, వివాహ జీవితంలో ఆటంకాలు తొలగిపోవాలని, దాంపత్య సౌఖ్యం కలగాలని కోరుకునే దంపతులు కూడా ఈ కళ్యాణంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించగా, వేలాది మంది భక్తులు ప్రసాదం స్వీకరించారు. స్థానికుల కథనం ప్రకారం, వాడపల్లి గోదా రంగనాథుల కళ్యాణం కేవలం ఒక ఉత్సవమే కాకుండా, భక్తుల జీవితాల్లో శుభకార్యాలకు మార్గం సుగమం చేసే దివ్య వేడుకగా పేరు గడించింది. ఈ కారణంగానే ప్రతి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మొత్తంగా గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం భక్తి, విశ్వాసం, సంప్రదాయాల సమ్మేళనంగా మరోసారి వాడపల్లి పుణ్యక్షేత్రానికి విశేష ఖ్యాతిని తీసుకొచ్చింది. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గంగవరపు పద్మావతి, కాస చాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం కుమారి, సలాది నాగేశ్వరరావు, సరేళ్ల సరిత, ఏపుగంటి విజయ కుమారి, చింతపల్లి సత్యనారాయణ, గోశాల అప్పలనరస, మసకపల్లి త్రిమూర్తులు, వాడపల్లి సుందర శేషవతారం పాల్గొన్నారు. అలాగే ఆలయ సిబ్బంది, అర్చక మూర్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.

# వైద్య కళాశాలలు అమలు చేస్తున్న పిపిపి విధానాన్ని వెంటనే రద్దు చేయండి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి పెద్దయ్య





ప్రజాభూమి, పుట్లూరు.

వైద్య కళాశాలలో అమలు చేస్తున్న పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్లూరు మండలసమితి. రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు అమలు చేస్తున్న పి పి పి విధానాన్ని రద్దు చేయాలని వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసే జీవో నెంబర్లు, 107,108,590 లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పుట్లూరు మండల కేంద్రంలో అలాగే చింతకుంట లొ నిరసన కార్యక్రమాన్ని మండల సహాయ కార్యదర్శి పెద్ది రాజు అధ్యక్షతన చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు డి,పెద్దయ్య పాల్గొని భోగిమంటల్లో జీవో ప్రతులను దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మేరకు జీవోలను రద్దు చేయకపోగా వైద్య,విద్యను పూర్తిగా పి పిపి విధానంలోకి నెట్టె ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. ఈ విధానం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు డబ్బు పెట్టి చదువుకునే స్తోమత లేక ఎంబిబిఎస్ చదువుకు దూరం అవుతారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఉండాల్సిన వైద్య విద్యను లాభాల కేంద్రంగా మార్చే ఈ విధానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా తీవ్రంగా ఖండిస్తూ వెంటనే జీవో నెంబర్ 107,108, 590 లను రద్దు చేయాలి. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని మరొకసారి కుటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఓబుళపతి,పెద్దన్న, దావీద్, దేవరాజు, రాజు,నారాయణ, నగేష్, నాగరాజు, పెద్దక్క, నాగమునమ్మ, రామ తులసి, చిన్నోడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బలో తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు

## సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పిలుపు



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బలో భోగి పర్వదినం అత్యంత ఉత్సాహభరితంగా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున ముదిగుబ్బ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ నాయకత్వంలో భోగిమంటల కార్యక్రమం వైభవంగా జరిగింది. మండలంలోని పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని భోగి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. భోగిమంటలు వెలిగించి పాతదాన్ని వీడి నూతన ఆశయాలు, ఆశలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, తెలుగువారి సాంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తుమ్మల మనోహర్ పిలుపునిచ్చారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోడిపందాలు, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ పోటీలు ఆడారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడంతో గ్రామమంతా సందడి నెలకొంది. యువకులు, పెద్దల ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ కళ మరింత రెట్టింపైంది. భోగిమంటల వెలుగులతో పరిసర ప్రాంతమంతా వెలుగులు విరజిమ్ముతూ పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యత స్పష్టంగా కనిపించిందని పాల్గొన్న వారు పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని భోగి పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది.

# కొండెక్కిన కోడి....!! దిగిరానంటున్న గుడ్డు....! -కిలో చికెన్ రూ.250



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రజల వంటగదిలో మంటలు ఎగిసిపడుతున్నాయి. నెలన్నర కాలంలోనే కిలో చికెన్ ధర రూ.180 నుండి రూ.290 కి దూసుకుపోవడంతో మాంసాహార ప్రియులను షాక్ కు గురిచేస్తోంది. ఇక కోడిగుడ్డు పరిస్థితి మరీ దారుణం ఒక్క గుడ్డు రూ.5.50 నుంచి 7.25 వరకు పలుకుతూ పేదల ప్లేట్ల నుంచి ప్రోటీన్లను లాగేస్తోంది. చికెన్, గుడ్లు మాత్రమే కాదు కూరగాయలు, పప్పుదినుసులు కూడా "మేమూ మాంసమే" అన్నట్లుగా ధరల పోటీకి దిగాయి. చికెన్ ధర చుక్కలను తాకుతోంది. నెలన్నర వ్యవధిలో కిలో చికెన్ రూ.180 నుంచి రూ.290 పెరగడం చికెన్ ప్రియులకు చికాకు పరుస్తోంది. చికెన్ తో పాటు కోడిగుడ్డు సైతం రూ.5 దాటుకుని రూ.7 నుంచి రూ.8 వరకు పలుకుతోంది. రోజురోజుకూ చికెన్, గుడ్లు, కూరగాయల ధరలు పెరుగుదలలో పరస్పరం పోటీపడుతున్నాయి. దీనికి గల కారణాలను పరిశీలిస్తే కోళ్ల హేచరీస్ కు హాలిడేస్ ఇవ్వడం, చికెన్ చిక్స్ సమస్య తలెత్తడంతో ఉత్పత్తి తగ్గింది. ఫలితంగా చికెన్ ధర భారీగా పెరిగినట్లు ఆయా మార్కెట్ వర్గాల చెబుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో శాఖాహారం వైపు చూస్తే ధరాఘాతం దెబ్బకు సామాన్యుడు కుదేలవుతున్నాడు. చికెన్ ధరలతో పప్పు దినుసులు, కూరగాయల ధరలు సమానంగా పెరుగుతుండడంతో సామాన్యులకు పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురం, తాడిపత్రి, కళ్యాణదుర్గం ప్రాంతాలను మినహాయిస్తే కోళ్లఫారాల నిర్వహణ అంతంత మాత్రమే. ఇటీవల ముగిసిన కార్తీకమాసం నేపథ్యంలో మాంసాహారులు చికెన్ వైపు పెద్ద ఎత్తున మరలడంతో వినియోగం పెరిగింది. ఆ మేరకు సప్లయ్ డిమాండ్ల మధ్య సమతుల్యత లోపించడమే ధర పెరుగుదలకు కారణమని తెలుస్తోంది. జిల్లాలో చికెన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పక్కన ఉన్నా కర్నాటక రాష్ట్రం చిక్కబళాపుర, బెంగళూరు, సిడ్లఘట్ట తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. సుగుణ, ఐడి, వెంకోబ్ వంటి సంస్థల నుంచి వ్యాపారులు కొనుగోళు చేస్తున్నారు. ఈ ఏడాది కోళ్ల హచచరీస్ హాలిడేలో అలస్యం కావడం, చికెన్ చిక్స్ సేకరణలో నిర్లక్ష్యం కారణంగా డిమాండ్ పెరుగుదలకు కారణమని తెలుస్తోంది. ఫలితంగా డిమాండ్ మేరకు కోళ్ల ఉత్పత్తి కొరవడింది. ఇటీవల కార్తీక మాసం, జనవరి ఫస్ట్, జనవరి 14న సంక్రాంతి పండుగలు వరుసగా రావడం తెలిసిందే. పండుగల అవసరాల నేపథ్యంలో గ్రామీణ, పట్టణ అవసరాలకు సరిపడే కోళ్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. దీంతో అనతికాలంలోనే రూ.320 నుంచి రూ.360 వరకు కిలో స్కిన్ లేస్ ధర పెరిగే అవకాశాలు ఉన్నట్లు మార్కెట్ వర్గాల అంచనా. నాటు కోడి మాంసాన్ని కొనుగోలు చేద్దామనుకుంటే నాటుకోడి చికెన్ కిలో కనిష్టంగా రూ.750 నుంచి రూ.1000 వరకు పలుకుతోంది. దీంతో పల్లె సీమల ప్రజలు సైతం బాయిలర్ కోళ్ల మాంసంపైనే అధికంగా ఆధార పడుతున్నారు. ఇక మటన్ వంక సామాన్యులు కన్నెతి చూడాని పరిస్థితి ఉంది. కిలో మటన్ రూ.700 నుంచి 850 వరకు ఉంది. చికెన్ ధరలకు ధీటుగా పండుగల నేపథ్యంలో కూరగాయల, పప్పు దినుసుల ధరలు భారీగా పెరిగిపోయాయి. ఇందులో భాగంగా టమోటా, పచ్చిమిర్చి, బీట్ రూట్, క్యారెట్ రూ.40 నుంచి రూ.55 వరకు కాయగూరలు ధరలు పలుకుతుండడం సామాన్యుడికి విస్మయాన్ని కలిగిస్తోంది. కిలో కందిపప్పు సుమారు. రూ.130 వరకు పలుకుతోంది. మాంసాహారంతో పాటు మేము సైతం అనేలా కూరగాయలు, పప్పుదినుసుల ధరలు పోటీపడుతున్న నేపథ్యంలో సామాన్యునికి పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది.

**ఆఫర్ల పేరుతో ఆరోగ్యంపై దాడి...! :** చికెన్ ధరలు ఒక్కసారిగా పెరగడంతో కొంత మంది చికెన్ వ్యాపారులు నాణ్యత లేని చికెన్ ను ఆఫర్ల పేరుతో ప్రజలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా కొన్ని కోళ్లు ఎదుగుదల లేక పోవడం, వింత రోగాల బారిన పడిన వాటితో పాటు బెంగళూరు నుంచి మలాయ్ చికెన్ ను దిగుమతి చేసుకుని వాటిని విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ తక్కువ ధరలకు తీసుకొచ్చి, ఆఫర్ల పేరుతో ప్రజలకు అంటగడుతున్నారు. వీటిని తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**ప్రభుత్వ తనిఖీలు ఎక్కడ...? :** చికెన్ ధరలు పెరిగిన వేళ, నాణ్యతలేని మాంసం ఆఫర్ల పేరుతో బహిరంగంగా అమ్ముడవుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ శాఖలు తనిఖీలు చేపట్టడం లేదు. పట్టణాల్లో ఫ్రీజర్ లో నిల్వ ఉంచిన పాత చికెన్, రసాయనాలతో శుభ్రం చేసిన మాంసం, వాసన వచ్చే ముక్కలు, ఇవన్నీ ప్రజల కళ్లముందే విక్రయమవుతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికి తనిఖీలు మాత్రం చేపట్టడం లేదు.



# నేటి తరం మన సంస్కృతుల్ని, పండుగల్ని కాపాడుకోవాలి



- సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ పిలుపు
- ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు
- ముగ్గుల పోటీల్లో మహిళల ప్రతిభ అద్భుతమన్న శ్రీరామ్
- మంత్రి సత్యకుమార్ ధర్మవరానికి నిజమైన పండుగ తీసుకొచ్చారన్న శ్రీరామ్

ప్రజా భూమి, ధర్మవరం

నేటి తరం యువత మన సంస్కృతుల్ని, పండుగల్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంత్రి సత్య కుమార్ దంపతులు, ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు, జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి ఇతర ప్రముఖులు, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించడం చిన్న విషయం కాదని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అన్నారు. మంత్రి సత్యకుమార్ ధర్మవరానికి నిజమైన పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారన్నారు. సంక్రాంతి అంటే రైతుల పండుగ అని.. ఇక్కడ రైతులకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. గతంలో సంక్రాంతి లాంటి పండుగలు వస్తే ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే వారన్నారు. కానీ కాలం మారుతున్న కొద్దీ కొన్నింటినీ మర్చిపోతున్నామన్నారు. వీటన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముగ్గులు వేయడం అంటే మహిళలకు ఎంత ఇష్టమో..అంత కష్టంతో కూడుకున్న విషయమన్నారు. గతంలో బుక్కుల్లో చూసి చుక్కలు పెట్టుకుంటూ ప్రాక్టీస్ చేసే వారన్నారు. ఇంత మంది మహిళలు ఇక్కడికొచ్చి ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఒకర్ని మించి ఒకరు ప్రతిభ చూపిస్తూ ముగ్గులు వేశారన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతల్ని ఎంపిక చేయడం కూడా కష్టంగా మారిందన్నారు. ఈ పండుగలో మంత్రి, ఎస్పీ సతీసమేతంగా పాల్గొనడం కూడా ఇక్కడ మరింత కళ వచ్చిందన్నారు. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నేను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి నారా లోకేష్ అన్ని వర్గాల ప్రజలందర్నీ ఏకం చేసే విధంగా కనకదాసు, వాల్మీకి జయంతి వేడుకల్ని అధికారికంగా నిర్వహించేలా చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పండుగలు, ఇలాంటి మహనీయుల జయంతి వేడుకల్ని మంచి వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని శ్రీరామ్ అన్నారు...

# ధర్మవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ధర్మవరంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్
- ఎద్దుల బండిపై వచ్చి పండుగను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- భోగి త్యాగానికి, పునరుత్థానానికి ప్రతీక --- మంత్రి సత్య కుమార్ యాదవ్
- మన సంస్కృతి మన భవిష్యత్ --- మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యాఖ్య
- భోగి పండుగతో ప్రజల జీవితం కొత్త దిశలో సాగాలి --- మంత్రి
- కీలు గుర్రాలు -- గురవయ్యలతో కలిసి నర్తించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- డ్రమ్స్ వాయించి కళాకారులను ప్రోత్సహించిన మంత్రి సత్య కుమార్ యాదవ్







ప్రజా భూమి, ధర్మవరం

సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ధర్మవరం పట్టణం కాలేజ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఢ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా కాలేజ్ సర్కిల్ నుంచి ఎద్దుల బండిపై కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకొని అందరి మన్ననలు పొందారు. అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తదుపరి భోగి మంటలు వెలిగించి పండుగకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భోగి అనేది మకర సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే పండుగ. ఇది పాత అలవాట్లు, కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలు, కొత్త వెలుగులతో జీవితం ప్రారంభించడానికి సంకేతం. భోగి అంటే త్యాగం, విసర్జన, వెలుగు, వేడి, విశ్వాసం. దక్షిణాయనంలో ఎదురైన కష్టాలను భోగి మంటల్లో కాల్చి, ఉత్తరాయణంలో సుఖసంతోషాల దిశగా పయనించే పండుగ ఇది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ, అలాగే ధర్మవరం నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక భోగి -- సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు అందాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. రైతు జీవితం, పశుసంపద ప్రాముఖ్యత, గ్రామీణ ఐక్యతను గుర్తుచేసే సంక్రాంతి సంబరాలు యువతలో కూడా సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయి. అని పేర్కొన్నారు. అనంతరం హరిదాసు -- గంగిరెద్దు ప్రదర్శనలు, గ్రామీణ కుటీరాలు, పాల పొంగులు, నవధాన్యాల ప్రదర్శన, కీలు గుర్రాలు, గురవయ్యలు, వూరుములు వంటి సంప్రదాయ కళారూపాలను మంత్రి ఆసక్తిగా వీక్షించారు. అలాగే మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్, తోలుబొమ్మలాట, సోలార్, అగ్రికల్చర్, హార్టికల్చర్ స్టాల్స్‌ను కూడా పరిశీలించారు. కీలుగుర్రాలు, గురవయ్యలు, వూరుములు కళాకారులతో కలిసి మంత్రి స్వయంగా నృత్యాలు చేయడం, డ్రమ్స్ వాయించడం ద్వారా అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజలతో మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్న మంత్రిగారి ఈ సహజమైన భాగస్వామ్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయం నందు భోగి మంటను వెలిగించిన చిలకం మధుసూదన్ రెడ్డి దంపతులు

## ధర్మవరం నియోజకవర్గం ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.. చిలకం మధుసూదన్ రెడ్డి







ప్రజా భూమి ధర్మవరం

ధర్మవరం పట్టణం నూతన జనసేన పార్టీ కార్యాలయం ఆవరణం నందు భోగి పండుగ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేసిన భోగి వేడుకల్లో కుటుంబ సభ్యులతో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఉత్సాహంగా పాల్గొని కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. సంప్రదాయాలను నిలుపుకుంటూ పండుగ ఆనందం పంచడం ద్వారా మన సంస్కృతిని తరతరాలకు అందించాలన్న సందేశాన్ని అందించారు. జనసేన పార్టీ తరపున ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ దగ్గర హైస్కూల్ గ్రౌండ్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలలో నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకొని మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో బాలుర కళాశాలలో మైదానంలో మన సంస్కృతి మన సంప్రదాయ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి సతీమణి చేతుల మీదగా వారికి బహుమతులు ప్రధానం చేయడం సంతోషం వ్యక్తం చేశారు. భోగి పండుగ పర్వదినం లో భాగంగా మైదానంలో కోడి పందేలు, ఎద్దుల దొప్పం లాగటం, డప్పు కొట్టడం, కబడ్డీ వంటి గ్రామీణ క్రీడల్లో పాల్గొని ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. తెలుగు వారి జానపద కళలు, కెల్లుగుర్రాల ఆటలు మన సంస్కృతికి ప్రతీకలని కొనియాడారు. ధర్మవరం నియోజవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం 15 జనవరి 2025


# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలి

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ వద్ద ఆందోళన




ప్రజాభూమి, పులివెందుల

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బుర్రి ఈశ్వరయ్య,సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష లు మెడికల్ కళాశాల వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బుధవారం మెడికల్ కళాశాల వద్ద భోగి పండగ సందర్భంగా ఈ జీవోలను వెంటనే రద్దు చేయాలని భోగి మంటలలో వేసి దగ్నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికలలో హామీ ఇచ్చి మాట తప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేదలకు వైద్య,విద్య దూరం ప్రజారోగ్యానికి ముప్పు వైద్య విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 107 108 590 రద్దు చేయాలి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ జీవోలను భోగి మంటల్లో దగ్ధం చేసి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ప్రతిపక్షంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వైద్య విద్యకు పేదలకు దూరం చేసే పద్ధతుల్లో 107, 108 జీవోలను తీసుకువచ్చి వైద్య విద్యను 8 శాతం ప్రైవేటీకరణ చేస్తే అప్పటిలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ గగ్గోలు పెట్టి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే వంద రోజుల్లో 107, 108 జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలలో భాగంగా జీవోలను రద్దు చేయకపోగా 100 శాతం వైద్య విద్యను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. పిపీపి విధానం వల్ల కేవలం వైద్య విద్యార్థుల నష్టపోవడంతో పాటు సామాన్య ప్రజలు వైద్యం ఉచితంగా చేపించుకోవాల్సినటు వంటి పరిస్థితి ఉండదన్నారు. పిపిపి విధానం వల్ల పేదలకు విద్యతోపాటు వైద్యం కూడా దూరం చేసేటువంటి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉండాల్సిన వైద్య విద్యను లాభాల కేంద్రంగా మార్చే ప్రయత్నం పిపిపీ విధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 590 ద్వారా 107.108 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించ దంతో పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాల్సిన ఈ వైద్య కళాశాలలను ప్రైవేట్ భాగ్యసామికే అప్పగించడం, ప్రభుత్వ భూములు భవనాలు మౌలిక సదుపాయాలు ఆసుపత్రులు దీర్ఘకాలం పాటు ప్రైవేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిపిపీ విధానంలో యాజమాన్య కోటాలో సీట్లకు భారీ ఫీజులు విధించే అవకాశం ఉందని దీనివల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతుందని తెలిపారు, వైద్య విద్య సీట్లు పెరుగుతాయన్న ప్రభుత్వ హామీలు అపద్ధపు మాటలేనని విమర్శలు చేశారు, దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణను వేగవంతం చేసినట్లే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 107, 108,590 రద్దు చేయా లని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు నాంది పలుకుతామని, ఈ జీవోలను వెంటనే రద్దు చేయాలని భోగి మంటలలో వేసి దగ్నం చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల అంకన్న, అనిల్,సురేష్, రాజా,ఈశ్వరయ్య, రమణయ్య, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలి

### - శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి పట్టణ ప్రజలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవాలని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సంక్రాంతి అనేది తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ సభ్యులంతా ఒక్కచోట చేరి ఆనందంగా గడిపే పండుగ అని అన్నారు. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఇంటిలో శాంతి, సౌఖ్యం, సమృద్ధి నిండాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు మంచి పంటలు పండాలని, వ్యాపారులు, కార్మికులు, ఉద్యోగులు అందరూ అభివృద్ధి బాటలో సాగాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అదే విధంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. వేంపల్లి పట్టణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని సింగారెడ్డి జయచంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సింగారెడ్డి సాయికృష్ణా రెడ్డి, శివశంకర్ రెడ్డి (చిన్న) పాల్గొన్నారు.

# భోగభాగ్యాలతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### - చంద్రబాబు నాయుడు ఆలోచనలు భోగిమంటల్లో మసి అయిపోవాలి

### - భోగి మంటలు వెలిగించిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాస ప్రాంగణంలో బుధవారం భోగి పండుగ ను పురస్కరించుకొని ఆయన నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోభోగిమంటలు వైకాపా నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , సాంబశివారెడ్డి,అంబకపల్లి బాబురెడ్డి, మాజీ చైర్మన్లు, చిన్నప్ప, రసూల్ , పట్టణ అధ్యక్షుడు హాల్ గంగా ధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లతో కలిసి వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు భోగభాగ్యాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ముందుగా వైఎస్ఆర్ జిల్లా ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. పాడిపంటలతో,సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యా లతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వెంటనే ఉపసంహరిం చుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీ లపై ఇచ్చిన జీవోను వారు భోగిమంటల్లో వేసి బూడిద చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పండగనుండైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేయడం ప్రభుత్వము ఉపసంహ రించుకోవాలని,చంద్రబాబు నాయుడుకు ఇకనుండి అయిన కనువిప్పు కలగాలన్నారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సకల శుభాలకు శోభ తెచ్చే పండుగ మకర సంక్రాంతి

### సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బి విఎస్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి బ్రదర్స్



ప్రజాభూమి, పులివెందుల టౌన్

సకల శుభాలకు శోభ తెచ్చే పండుగ మకర సంక్రాం తి, పండుగలలో అతి పెద్దగా జరుపుకునే పండగ మకర సంక్రాంతిఅని ప్రజలకు, నాయకులకు, అధికారులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ట్రాన్స్పోర్ట్ సిబ్బందికి, బి వివిఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి, బ్రదర్స్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగ విషయాలు పంచుకుంటూ,యుగాలు మారిన, తరాలు మారిన చెక్కుచెదరని మన సాంప్రదాయ, సంస్కృతిని లోని మంచి భావాలను, విలువలను మనము ఆచరిస్తూ ఇతరులకు స్ఫూర్తినిస్తూ రాబోయే తరానికి ఈ సాంప్రదాయం విలువలను , గొప్పదనా న్ని వివరించారు. ప్రకృతితో, వ్యవసాయంతో, పౌరుషాలతో మమేకమైన ఈ పండుగ మీకు మీ కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలను అందించా లని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు వాతావరణానికి కొత్త కాంతులు వచ్చినట్లే అని, పట్టణం పల్లెటూర్లలో తెలుగువారు ఎక్కడ చూసినా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందం సంతోషం గడుపుతారు అన్నారు. ఈ పండుగ రోజు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ ప్రతి ఇంట సకల శుభాలు కలగాలనిపూజలు నిర్వహించడం వంటి పద్ధతులు మన తెలుగువారికే సాధ్యమవు తుందన్నారు. మన పండుగలు సంతోషాన్ని ఇవ్వడమే కాకుండా ఎంతో ఆధ్యాత్మికతను కూడా ప్రబోధిస్తాయి అన్నారు. పుడమి తల్లిని నమ్ముకుని బతికే పల్లెవాసుల అంతరంగాల్లో వెల్లువిరిసే సంతృప్తి, ఆనందాలకు ప్రతిరూపం సంక్రాంతి పండుగ అన్నారు. పలు ప్రాంతాల్లో ఉండే కుటుంబ సభ్యులు. బంధువులు, సంక్రాంతి రోజున ఇళ్లకు చేరి సంతోషంగా గడుపుతారని తెలుపుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా సంక్రాంతి పండుగ శుభాకాం క్షలు తెలుపుతూ ప్రతి ఇంటిలో భోగభాగ్యాలు వర్ధిల్లాలని కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పట్రా కులస్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు

### -సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్



ప్రజాభూమి,వేముల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తం గా ఉన్నటువంటి ప్రతి పట్రా కులస్థులకు అలాగే వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,యువ నాయకులు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు,మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల్లా సునీల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్బంగా ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు,మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల పట్రా కులస్థులకు బంధువులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున సంక్రాంతి శుభాకాంక్షలు అని,సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని,గ్రామానికి నూతన శోభను తెచ్చే పర్వదినమని, మన సంస్కృతి, సంప్రుదాయలను ప్రతిబింబించే రోజని అన్నారు. అంతేకాక, పల్లెల పండుగ, రైతుల పండుగ అని,మన పాడిపంటల పండుగ, ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలుముఇచ్చే పెద్ద పండుగని ,అలాగే మకర సంక్రాంతి కాంతులతో ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పట్రా కులస్థులకు పట్రా కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా కడప జిల్లా లోని రైతు సోదరులకు, వైఎస్ఆర్సీపీ నాయకులు కు కార్యకర్తలకు అందరికి సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# రామాలయంలో సంక్రాంతి సంబరాలు





ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలోని పొట్టిగారివీధిలో రామాలయంలో బుధవారం భోగి పండుగ సందర్భంగా సాంప్రదాయ బద్దంగా సంక్రాంతి సంభరాలు నిర్వహించారు. తెల్లవారుజామున భోగి మంట వేసి అందరూ పాల్గొనటం జరిగింది. ఈ వేడుకలో మూడు వీధుల నుండి పెద్దలు, పిల్లలు పాల్గొని సాంప్రదాయ బద్దంగా వేడుకను జరుపుకోవడం జరిగింది. అనంతరం రామాలయంలో పిల్లలకు భోగి పండ్లు తలపై వేసి ఆశీర్వదించారు. మన హిందూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని. మన సాంప్రదాయాలను ఆచరించాలని పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమంలో 3 వీధుల ప్రజలు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ చల్లా గంగాదేవి



ప్రజాభూమి,వేముల

జననేత సంక్షేమ పథకాల సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,యువ నేత ప్రియతమ నాయకులు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మండలం లోని, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ, సర్పంచ్ లకు,ఎంపీటీసీ లకు,మండల ప్రజలకు, మండల అధికారులకు,ప్రజా ప్రతినిదులకు ఉద్యోగులకు వ్యాపారులకు మండల సిబ్బందికి,వైఎస్సార్సీపీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ బుధవారం, ఎంపీపీ చల్లా గంగాదేవి వైకాపా నాయకుడు, వెంకట నారాయణ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సందర్భంగా ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ బుధవారం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని,అలాగే మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని,కమ్మనైన కనుమ తో ఆనందంగా జరుపుకోవాలని ఎంపీపీ ఆకాంక్షించారు. మండల ప్రజలందరికీ సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# నిషేధం ఉన్నా యథేచ్ఛగా విక్రయాలు...

### అధికారుల హెచ్చరికలను లెక్కచేయని ఎరువుల అంగడి యజమాని

ప్రజా భూమి తొండూరు:

తొండూరు మండలంలో అక్రమంగా ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తున్న ఓ అంగడి యజమాని వ్యవసాయ శాఖ అధికారుల హెచ్చరికలను లెక్కచేయకుండా వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని ఉత్పత్తులను విక్రయిస్తూ రైతుల నమ్మకాన్ని దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి, సంబంధిత అంగడిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఎరువులు, పురుగుమందులపై అభ్యంతరం వ్యక్తం చేశారు. “వెంటనే అమ్మకాలు నిలిపివేయాలి” అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆ అంగడి యజమాని వాటిని లెక్కచేయకుండా వ్యాపారం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రైతుల నమ్మకంతో చెలగాటం :** నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ అనుమతులు లేని ఉత్పత్తులను విక్రయించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు అట్ల వెంకట జనార్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. “పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే నాసిరకం ఎరువులు విక్రయిస్తున్నారు. వాటి వల్ల రైతులకు ఆర్థిక నష్టం జరుగుతోంది. అయినా అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదు” అని ఆయన మండిపడ్డారు.

**కేవలం కాగితాలకే పరిమితమైన హెచ్చరికలా? :** అధికారులు హెచ్చరికలు జారీ చేసినా, వాటిపై అమలు లేకపోవడం పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. “ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా?” అనే ప్రశ్నలు రైతుల్లో వినిపిస్తున్నాయి. అక్రమ వ్యాపారాలపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇతర అంగడిదారులు కూడా నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శలు వస్తున్నాయి.

**పర్యవేక్షణ లోపం? :** తొండూరు మండలంలో ఎరువుల విక్రయాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. తనిఖీలు పేరుకే జరుగుతున్నాయా? లేకపోతే అధికారుల నిర్లక్ష్యమే కారణమా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ :** అక్రమంగా ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తున్న అంగడులపై వెంటనే కేసులు నమోదు చేసి, లైసెన్సులు రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.

# హోటల్‌ను ప్రారంభించిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపు రంలో టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్‌ను బుధవారం పులివెందు ల టీడీపీనియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు. కష్టమర్లే మనకు దేవుళ్ళతో సమానమన్నారు. హోటల్ కి వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడివారి మన్ననలు పొందాలన్నారు. వేణుగోపాల్ రెడ్డి హోటల్ వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందాల న్నారు. అంతకుముందుగా వేణుగోపాల్ గజమాల తో బీటెక్ రవిని సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గడ్డం అమర్నాథ్,మల్లికార్జున్ రెడ్డి ,గంగాధర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రతులతోనే భోగిమంటలు

- ప్రజల ఆశలను చంద్రబాబు ప్రభుత్వం భోగిమంటల్లో కాల్చేసింది
- రానున్న రోజులైనా ప్రజలకు భోగి భోగబాగ్యాలు నింపాలని కోరుకుంటున్నా : మాజీ మంత్రి ఆర్కేరోజా





ప్రజాభూమిప్రతినిధి – నగరి

ప్రజలకు భోగి భోగబాగ్యాలను నింపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం నగరిలోని తన నివాసంలో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి భోగి పండుగ సంబరాలు జరుపుకున్నారు. భోగి మంటల చుట్టూ కుటుంబసభ్యులతో కలిసి భోగిపాటల నృత్యాలు చేశారు. రాష్ట్ర ప్రజలుకు భోగి పండుగ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు సమయంలో కుటుంబ సభ్యులతో పంచుకుంటే మరింత ఆనందంగా ఉంటుందని, ఆయుష్షు కూడా పెరుగుతుందన్నారు. బంధువుల మధ్య బంధుత్వాలు పెంచే పండగే సంక్రాంతి అన్నారు. పల్లె వాతావరణంలో పండుగలు జరుపుకోవడం భావితరాలకు మనం సంస్కృతిని చాటిచెప్పడమే అన్నారు. గత పాలనలో సంక్రాంతి కాంతులు ప్రజల్లో కనిపించేదన్నారు. సంక్రాంతి అంటేనే రైతుల పండగని ఈరోజు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతు పంటలకు భీమా లేదన్నారు, గిట్టుబాటుధర లేదన్నారు. విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిందన్నారు. పేదలకు వైద్యవిద్యను దూరంచేస్తూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. బాధ్యతారాహిత్యమైన పాలన కొనసాగుతోందన్నారు. నేడు ప్రజల ఆశలను పాలక ప్రభుత్వం భోగిమంటల్లో కాల్చేస్తుంటే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రతులను కాలుస్తూ ప్రజలు భోగిమంటలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త ఆర్కేసెల్వమణి, కుమారుడు కృష్ణకౌసిక్, సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి, కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వాలమేడు ఎస్‌టీ కాలనీ లో దుప్పట్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం వాలమేడు పంచాయతీ పరిధిలోని ఎస్‌టీ కాలనీలో జనసేన మండల అధ్యక్షులు రౌతు. శివకుమార్ మరియు అగ్రికల్చర్ శాస్త్రవేత్త అడసూరి మస్తానయ్య కలిసి 30 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలి కాలంలో పేద కుటుంబాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని వారు తెలిపారు. సమాజంలో అవసరమున్న వారికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేట శ్రీహరి, మస్తానయ్య, సాయి తనూజ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు...

## ముస్లిం వ్యక్తి పై దాడి

### -నాయుడుపేటలో ఉద్రిక్తత

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో చోటు చేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ట్రినిటీ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఒక అంబులెన్స్ డ్రైవర్ పై చేయి చేసుకోవడం అత్యంత దారుణమని ముస్లిం సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ముస్లిం కులానికి చెందిన ఓ వ్యక్తిని తరలించేందుకు తన బంధువైన షేక్.చాంద్‌కు చెందిన అంబులెన్సును పిలిపించుకున్నారనే కారణంతో ట్రినిటీ హాస్పిటల్ డాక్టర్, ఎస్సీ కులానికి చెందిన అంబులెన్స్ యజమాని జాకబ్ కలిసి షేక్ చాంద్‌ను అవమానకరంగా దూషిస్తూ..భూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనను అన్ని కులాల పెద్దలు తీవ్రంగా ఖండిస్తున్నారు. మత, కుల భేదాలు లేకుండా మానవత్వంతో వ్యవహరించాల్సిన వైద్య రంగానికి చెందిన వ్యక్తులే ఇలా ప్రవర్తించడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడికి న్యాయం చేయాలని దాడికి పాల్పడ్డ వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఘటనతో నాయుడుపేట పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ముస్లిం సంఘాల నేతలు స్పష్టం చేశారు...

## బి.ఎన్.కండ్రిగ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఘనంగా భోగి వేడుకలు

### సాంప్రదాయ పంచకట్టుతో నేతలు, ఉద్యోగుల సందడి



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై. జ్యోతి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటల సమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మార్కెట్ కమిటీ సభ్యులు, సింగిల్ విండో అధ్యక్షులు సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీ ఉద్యోగులు సాంప్రదాయ పంచకట్టుతో హాజరై కార్యాలయం వద్ద కనువిందు చేసే ముగ్గులు వేసి భోగిమంటలు వెలిగించారు. కార్యాలయ ప్రాంగణం పండుగ శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వై.జ్యోతి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ..సత్యవేడు నియోజకవర్గం కమిటీ కోఆర్డినేటర్ కొరపాటి.శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ పరిధిలోని మూడు మండలాల వ్యవసాయ రైతులు మహిళలు విద్యార్థులు ఉద్యోగులు తెలుగుదేశం బీజేపీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు నందమూరి అభిమానులకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు...

## జనవరి 16న శ్రీవారి పార్వేట ఉత్సవం

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవం మకర సంక్రాంతి పర్వదినం మరుసటిరోజున కనుమ పండుగనాడైన జనవరి 16న అత్యంత ఘనంగా జరగనుంది. అదేరోజున గోదాపరిణయోత్సవం విశేషంగా నిర్వహిస్తారు. గోదాపరిణయోత్సవం సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్‌స్వామి మఠం నుండి ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకు వెళ్ళి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్పస్వామివారు, శ్రీ కృష్ణస్వామివారు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఆస్థానం, పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకుంటారు.

**ఆర్జితసేవలు రద్దు :** ఈ ఉత్సవాల కారణంగా జనవరి 16న శ్రీవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం మరియు సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.



# సరిహద్దు సంక్రాంతి పల్లెల్లో సంక్రాంతి సందడి

ప్రజాభూమిప్రతినిధి – నగరి



ప్రాచీన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ సంక్రాంతి, భారీ చుక్కల ముగ్గులు, వాటిల్లో పసుపు, కుంకుమలు, వివిధ రకాల పువ్వులతో అందంగా అలంకరించిన గొబ్బెమ్మలు ఇవి సంక్రాంతికి పర్వదినానికి ప్రతీకలు. ఆ పెద్దపండుగ రానే వచ్చింది. ఉత్తరాయణ పర్వదినాల్లో సూర్యుడు మకరరాశిలోకి సంక్రమణం చేసే పర్వదినాన్ని మకరసంక్రాంతిగాను, దాని ముందురోజు భోగి, తరువాతి దినాల్లో కనుమ, ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ నాలుగు రోజుల పవిత్ర దినాలుగా భావించి ప్రజలు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. సంక్రాంతి సందడితో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఆహ్లాదకర వాతావరణమే దర్శనమిస్తుంది. నగరి మండలం తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఉండటంతో ఇక్కడ జరిపే సంక్రాంతి పండుగ రెండు సంస్కృతుల సమ్మేళనంగా ఉంటుంది. మునిసిపల్ పరిధి కొత్తపేట, ఏకాంబరకుప్పం, చింతలపట్టెడ, కేవీపీఆర్‌పేట సత్రవాడ ప్రాంతాలలో అధిక సంఖ్యలో తమిళ సంప్రదాయాలు పాటించే నేత సామాజిక వర్గంవారు ఉన్నారు. వీరు సంక్రాంతి పండుగను 'పొంగళ్' పేరుతో జరుపుకుంటారు. 'పొంగళ్' అంటే పొంగళి అని అర్థం. తమిళంలో 'తై' అనే పేరుగల నెల పుట్టే రోజునే సంక్రాంతి పండుగ వస్తుంది. ఆ రోజున వారు కొత్తదనానికి స్వాగతం పలుకుతారు మట్టితో ఇళ్ల వద్దే స్వయంగా పొయ్యి తయారుచేసుకొని వాటిని ఎండబెట్టుకుంటారు. ఆ పొయ్యిపై కొత్త మట్టికుండ తెచ్చి బొట్టుపెట్టి పసుపుకొమ్ము చుడతారు. కోతకోసిన వడ్లను దంచి ఆ బియ్యాన్ని కుండలో వేసి పొంగళిచేస్తారు. పొంగళి, చెరుకుగెడలు, కొత్తబట్టలు పెట్టి పంటరావడానికి సహకరించిన సూర్యుడికి పూజలు చేస్తారు. వ్యాపారాలకు సంబంధిత నూతన ఖాతాలను ఆరోజు నుంచే ప్రారంభిస్తారు. తమ వద్ద పనిచేసే వారికి అక్కడే నేసిన పంచలు, చీరలు అందిస్తారు. పండుగకు రెండు రోజుల ముందు నుంచే ప్రతి ఇంటి ముందు మహిళలు పొయ్యి తయారుచేసి అరుగులపై ఎండబెట్టారు. పల్లెల్లో పండుగను పురస్కరించుకొని డూడూ బసవన్న ఇంటింటికీ తిరుగుతూ డబ్బులు, బియ్యం తీసుకుంటూ వెళ్లగా పిల్లలు అతని వెంట పరుగులు తీశారు. పల్లెల్లోని మహిళలు గొబ్బెమ్మలు అలంకరించి ఇంటింటికీ తిరుగుతూ సామూహికంగా పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. పండుగలో ప్రాధాన్యత సంతరించునే రంగుల ముగ్గుపిండి, మట్టికుండలు, చెరకుగెడలు, ఇతర అలంకరణ సామగ్రి విక్రయాలు ఊపందుకున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోగి సంత ఏర్పాటుచేశారు.

## కమ్మవారిపాలెంలో ఘనంగా భోగి వేడుకలు

### గ్రామ ఐక్యతకు ప్రతీకగా సామూహిక భోగి మంటలు, అన్నదానం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం వేణుగోపాలపురం పంచాయతీ పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని భోగి పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. భోగి పండుగ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున సామూహిక భోగి మంటలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రమేష్ నాయుడు, ఆధ్వర్యం వహించగా గ్రామంలోని చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని భోగిమంటల చుట్టూ ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. సాంప్రదాయ పద్ధతుల్లో భోగిమంటలు వెలిగించి, పాత కష్టాలను విడిచిపెట్టి నూతన ఆశయాలతో ముందుకు సాగాలనే సందేశాన్ని గ్రామ ప్రజలు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల కోసం అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. అందరూ కలిసి కట్టుగా భోజనం చేయడం ద్వారా గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడిందని స్థానికులు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఏకమై పాల్గొనడం వల్ల భోగి పండుగకు ప్రత్యేక శోభ వచ్చిందని, ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమాలు తరతరాలకు మన సంస్కృతిని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు...

## ఘనంగా భోగి సంబరాలు



ప్రజాభూమిప్రతినిధి – నగరి

పల్లెపట్టణాలకు బుధవారం భోగిపండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా ఇంటి ముందు ముగ్గులపై పెట్టిన గొబ్బెమ్మలతో చేసిన పిడకలు, పాత ఛాపలు, గంపలు, పొరకలు, చాటలు, గోనెసంచులు, కొయ్యలు, అట్టలు పోగుచేసిన మహిళలు వాటిని బోగి మంటలో వేసి కాల్చారు. చిన్న పిల్లలు భోగి మంటల చుట్టూ నిలబడి మేళాలు వాయించుకుంటూ చిందులువేశారు. గ్రామాల్లో భోగిమంటల్లోనే నీరు వేడిచేసుకొని తలంటు స్నానం చేశారు. భోగి మంటల్లో నుంచి దీపం వెలిగించుకొని పూజ గదిలో ఉంచారు. నూతన వస్త్రాలను ధరించి ఆలయాలకు వెళ్లారు.

## ప్రజలందరికీ జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ బోగి శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనం జడ్పీటీసీ సభ్యులు, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ ప్రజలందరికీ బోగి శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం వేకువ జామున తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన బోగి మంటలు వేసి పండుగను ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనేటి సుమన్ మాట్లాడుతూ బోగి మంటలు ప్రతి ఒక్క కుటుంబంలో వెలుగులు నింపాలని, అందరు సంతోషంగా బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## భోగి మంటలు ప్రతి కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలి

- అందరి జీవితాలు భోగభాగ్యాలతో వర్థిల్లాలి
- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్ష
- స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బోగి మంటలు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ప్రజలందరికీ హృదయపూర్వక బోగి శుభాకాంక్షలు తెలిపారు. వేకువజామున తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బోగి మంటలు వేసి పండుగను ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గులతో ప్రతి ఇంట కళకళలాడుతున్న వేళ, ప్రతి ఒక్కరూ బోగి, సంక్రాంతి, కనుమ, కొండ చుట్టు పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆశావహ దృక్పథంతో కూడిన ఆలోచనలు సాకారం కావాలి. ప్రతి ఒక్కరి జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ మరోమారు భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. అలాగే తమ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్ కుటుంబ సభ్యులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

## అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీ గోదాకల్యాణం

### - ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి(తిరుమల)



పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో బుధవారం శ్రీ గోదా కల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గల 233 కేంద్రాల్లో నెల రోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా శ్రీ గోదాదేవి(ఆండాళ్), శ్రీరంగనాథస్వామివారి ఉత్సవర్లను వేదికపై కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేద పఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతం నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది.

### అన్నమాచార్య కళామందిరంలో ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో డిసెంబరు 16 నుంచి దాదాపు నెల రోజుల పాటు జరిగిన తిరుప్పావై ప్రవచనాలు బుధవారం ముగిశాయి. తిరుపతికి చెందిన ప్రముఖ పండితులు శ్రీ చక్రవర్తి రంగనాథన్ ఇక్కడ తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎఫ్ఏసిఏఓ ఓ.బాలాజీ, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# నారావారిపల్లెలో నారా బొజ్జల కుటుంబాల ఆత్మీయ కలయిక

## శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆశీస్సులతో మరింత బలమైన బంధం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి. నారావారిపల్లెలో ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి క్షేత్రాధిపతి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి అందజేసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..వెంకట సుధీర్



రెడ్డి నా కుటుంబంలో ఒకడిగా ఉంటాడు అని ఆత్మీయంగా పేర్కొన్నారు. తన సన్నిహిత మిత్రుడు, దివంగతుడు బొజ్జల గోపాలకృష్ణ రెడ్డిని స్మరిస్తూ.. ఆయన లేని లోటును తానే తీరుస్తానని,వెంకట సుధీర్ రెడ్డికి అన్ని వేళలా అండగా ఉంటాను అని మాట ఇచ్చి ఆయనను ఓదార్చడం అక్కడ ఉన్న వారిని భావోద్వేగానికి గురి చేసింది. ఇదే సందర్భంలో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి. మరియు బొజ్జల.బృందమ్మ సొంత అక్క చెల్లెల్లులా కలుసుకుని పరస్పరం ఆప్యాయతను పంచుకున్నారు. వారి ఆత్మీయత పండుగ వాతావరణాన్ని మరింత ఆనందంగా మార్చింది. భోగి పండుగను పురస్కరించుకొని, నారావారిపల్లెలో నారా, బొజ్జల కుటుంబాలు ఒక్కటే అన్న భావనకు ప్రతీకగా ఇరు కుటుంబాలు కలిసి భోగి మంటలు వేసి కార్యకర్తల మధ్య ఎంతో ఆనందోత్సాహాలతో పండుగ సంబరాలు జరుపుకున్నారు. గ్రామమంతా పండుగ కళతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో నారా.చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ.. నారా.భువనేశ్వరి, బొజ్జల బృందమ్మ ని సొంత అక్కచెల్లెల్లులా కలిసి మెలిసి పండుగ ఆనందాన్ని పంచుకోవడం అందరికీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఆత్మీయ కలయిక నారావారిపల్లెలో ఒక కుటుంబ వేడుకలా మారి, రాజకీయాలకు అతీతంగా మానవ సంబంధాల విలువను మరోసారి చాటి చెప్పింది...

# భోగి మంటలు సంప్రదాయమే కాదు..ఆరోగ్య సంరక్షణకు శాస్త్రీయ మార్గం

## - పిడకలతో వేసే భోగి మంటలు గాలిని శుద్ధి చేస్తాయి: పొన్న రవికుమార్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



ఉత్తరాయణ పుణ్యకాలంలో సుఖసంతోషాలు, ఆరోగ్య ఐశ్వర్యాలు కోరుతూ వేసే భోగిమంటలు కేవలం సంప్రదాయ ఆచారం మాత్రమే కాకుండా శాస్త్రీయంగా ఆరోగ్య ప్రయోజనాలు కలిగినవని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్న.రవికుమార్ తెలిపారు. భోగి పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధనుర్మాసం నెలంతా ఇంటి ముందు పెట్టే గొబ్బెమ్మలను పిడకలుగా చేసి భోగి మంటల్లో వేయడం వెనుక గొప్ప శాస్త్రీయత దాగి ఉందని అన్నారు. దేశీయ ఆవుల పిడకలను కాల్చడం వల్ల గాలిలో ఉన్న సూక్ష్మ క్రిములు నశించి, శుద్ధమైన ప్రాణవాయువు వాతావరణంలోకి విడుదలవుతుందని వివరించారు. భోగిమంటల వేడితో పాటు పిడకల దహనం ద్వారా విడుదలయ్యే సహజ వాయువులు శ్వాసకోశానికి మేలు చేస్తాయని ఈ స్వచ్ఛమైన గాలిని పీల్చడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని శాస్త్రవేత్తలు కూడా పేర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా చలికాలంలో ఇది శరీరానికి ఉష్ణతను అందించడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. ప్లాస్టిక్, వ్యర్థాలను కాల్చకుండా సంప్రదాయబద్ధంగా పిడకలు, వ్యవసాయ అవశేషాలతో భోగిమంటలు వేయడం పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని అన్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా పశుపోషణ పై ఆధారపడే వర్గాలకు ఆదాయ మార్గంగా కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భోగి పండుగను ఆరోగ్యకరమైన జీవన విధానానికి ప్రతీకగా మలచుకోవాలని సంప్రదాయాలను శాస్త్రీయ దృష్టితో కొనసాగించాల్సిన అవసరం ఉందని పొన్న.రవికుమార్ పిలుపునిచ్చారు...

# శివరాత్రికి సిద్ధమా శ్రీకాళహస్తి..? లో బావిపై పెరుగుతున్న ఆగ్రహం

- శివరాత్రి వేళ లోబావి నిర్లక్ష్యంతో యాత్రికుల ఆగ్రహం తారస్థాయికి
- రేపు గిరిప్రదక్షిణల ముందే లోబావి అవస్థలు స్పందించని అధికారులు!
- భక్తుల రద్దీకి లోబావి సిద్ధమా..? మౌలిక వసతుల లేమిపై మండిపాటు
- అన్నదానాలకు కేంద్రంగా లోబావి కానీ పరిశుభ్రత శూన్యం!
- శివభక్తుల కష్టాలు పట్టించుకోరా..?
- ఈవో చైర్మన్ ఎమ్మెల్యే జోక్యం కోరుతూ డిమాండ్
- పిల్లల నుంచి పెద్దల వరకూ ఇబ్బందులు లోబావి అభివృద్ధి ఎప్పుడు?
- స్పందించని అధికారులు- తక్షణ చర్యలు కోరుతున్న భక్తులు, స్థానికులు





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

పెరిమిడి రఘు ప్రత్యేక కథనం :





శివరాత్రి మహాపర్వదినం సమీపిస్తోంది. దేశ నలుమూలల నుంచి భక్తులు శ్రీకాళహస్తి ఆలయం వైపు కదులుతున్నారు. దర్శనం అనంతరం విశ్రాంతి కోసం ఎక్కువ మంది చేరేది లోబావి ప్రాంతానికే. చిన్నారులతో కలిసి వచ్చిన కుటుంబాలు, అన్నదానాల్లో పాల్గొనే భక్తులు, గిరిప్రదక్షిణలకు సిద్ధమయ్యే యాత్రికులతో ఈ ప్రాంతం కిటకిటలాడాల్సిన వేళ లోబావి మాత్రం అసౌకర్యాలకు ప్రతీకగా మారిందన్న విమర్శలు మళ్లీ తెరపైకి వచ్చాయి.

**నిన్న వార్త.. నేడు స్పందన శూన్యం**

ఇటీవల ఈ అంశంపై ప్రజాభూమి లో వచ్చిన కథనానికి ఇప్పటివరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, ఈవో చైర్మన్‌గా, ఎమ్మెల్యే తక్షణ జోక్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని యాత్రికులు, స్థానికులు కోరుతున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ వార్తలు మళ్లీ మళ్లీ వెలుగులోకి తేవాలని కూడా కోరుతున్నారు.

**రేపు గిరిప్రదక్షిణల రోజు మరింత తీవ్రం**

రేపు గిరిప్రదక్షిణలు జరగనున్న నేపథ్యంలో లోబావి ప్రాంతంలో యాత్రికులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇక్కడే ఎక్కువగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అయితే, పరిసరాల పరిశుభ్రత లేకపోవడం, చెత్త పేరుకుపోవడం, మరుగుదొడ్ల కొరత, తాగునీటి ఇబ్బందులతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



ఇదివరకు ఆలయ అధికారులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

**పిల్లల ఆటవస్తువులు – దయనీయ స్థితి**

లోబావి పార్కులో పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవస్తువులు యథాస్థానాల్లో లేకపోవడం, పాడైపోవడం వల్ల చిన్నారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టి, ఆటవస్తువులను సక్రమంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**చైర్మన్ ఈవో ఎమ్మెల్యే స్పందించాలి**

మహాశివరాత్రి, గిరిప్రదక్షిణల వంటి కీలక సమయంలో లోబావి ప్రాంతం ఇలాంటి దుస్థితిలో ఉండటం శ్రీకాళహస్తి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తోందని భక్తులు అంటున్నారు. తాత్కాలిక శుభ్రత చర్యలకే పరిమితం కాకుండా, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేస్తున్నారు. ఈవో చైర్మన్‌గా బాధ్యత తీసుకుని, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి లోబావి ప్రాంతాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని యాత్రికులు, స్థానికులు గట్టిగా కోరుతున్నారు.

**పిల్లల మాటల్లో – లోబావి వేదన**

లోబావి పార్కులో ఆడుకుంటున్న పిల్లలు కూడా అక్కడి పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడా స్లైడ్ దగ్గర చెత్త ఉంది. ఆడుకోవాలంటే భయం వేస్తోంది. పెద్దవాళ్లు శుభ్రం చేయాలి, మళ్లీ ఆటవస్తువులు పెట్టాలి అంటూ పిల్లలు తమ మనసు చెప్పుకున్నారు. శివరాత్రి, గిరిప్రదక్షిణల సమయంలో చాలా మంది పిల్లలు వస్తారని, అప్పుడు ఆడుకునే చోటు పరిశుభ్రంగా ఉండాలని వారు కోరుతున్నారు.

# నారా.లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన

## కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తోట వాసుదేవ్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



సంక్రాంతి పండుగకు కుటుంబంతో సహా నారావారిపల్లెకు విచ్చేసిన టిడిపి యువ నేత, రాష్ట్ర విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష ను బుధవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట.వాసుదేవ్ రాయల్ కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి లోకేష్ కు శ్రీవారి ప్రతిమను వాసుదేవ్ అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాపు కార్పొరేషన్ ద్వారా అర్హులైన కాపులందరికీ లబ్ధి చేకూరేలా దృష్టి సారించాలని వాసుదేవ్ కు మంత్రి సూచించారు...

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



చెన్నైకు చెందిన ధర లాజిస్టిక్స్ సంస్థ బుధవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతులమీదుగా తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంచే బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

- ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన పద్మశాలి సంఘం

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి పద్మశాలి సంఘం బోగి శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులుకోనేటి ఆదిమూలంకి నారాయణవనం మండలం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం భోగి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణవనంలో ప్రారంభం కానున్న శ్రీ భద్రావతి సమేత భావన రుషి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి గోడ పత్రికను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.అంతకుముందు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల నాయకులు తెలుగుదేశం పార్టీ మాజీ వైస్ ఎంపీపీ టి సుబ్రహ్మణ్యం నారాయణవనం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చుకట్ల హరి, నాయకులు సందాల పెరుమాల్ బిఎం నరేష్ మునిబాబు మోహన్ సొరకాయలు మునెయ్య మాణిక్యం రెడ్డి బాలుర ఉన్నత పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# తంగేళ్ల పాళ్యేంలో పేదలకు చీరలు పంపిణీ చేసిన ఎస్సీవీ దిలీప్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వీ నాయుడు స్వ గ్రామం అయిన నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో వున్న తంగేళ్ల పాళ్యేంలోని పేదలకు మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వీ నాయుడు తనయులు డాక్టర్ ఎస్సీవీ శ్రీకాంత్, ఎస్సీవీ కిరణ్, ఎస్సీవీ దిలీప్ నాయుడులు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బోగి, సంక్రాతి పండుగ సందర్భంగా పేద మహిళలకు పంపిణి చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కళ్యాణ వెంకన్న ఆలయంలో వేడుకగా భోగి ఉత్సవం

## - గ్రామోత్సవంలో భక్తులకు గోదాదేవి సమేత కళ్యాణ వెంకన్న దివ్యదర్శనం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



భోగి పండుగ పురస్కరించుకొని గోదాదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారు బుధవారం గ్రామపురివీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 6 గంటలకు నిత్య పూజ కార్యక్రమాలు అనంతరం స్వామి అమ్మ వార్లకు పాలు, పెరుగు, కొబ్బరి నీళ్లు, నెయ్యి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి తర్వాత వివిధ పుష్పాలతో సూ మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం 6 గంటలకు గోదాదేవి సమేత స్వామి వారిని తిరుచ్చి వాహనపై అధిరోహించి గ్రామపురివీధులలో ఊరేగించారు. భక్తులు కర్పూర టెంకాయ హారతులు సమర్పించి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులు శ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై డేగ కన్ను వేసిన ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్

**మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే సమస్య లేదు**



ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి :- తిరుపతి జిల్లా ఓజిలి మండలం పరిధిలో జూషలవారి కండ్రిక పరిధిలో కోడిపందాల జరుగుతున్నట్టుసమాచారం అందడంతో ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ ఆస్తావరంపై డేగ కన్ను వేశారు సంఘటన స్థలంలో ఒక బైకు 750 నగదును ముగ్గురు వ్యక్తులను స్వాధీనం చేసుకున్నట్టు ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ తెలిపారు ఎవరైనా సరే మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సహించిన పాల్గొన్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## అయ్యప్ప ఆలయాల్లో మకరజ్యోతి పూజలు





ప్రజాభూమిప్రతినిధి - నగరి పట్టణ పరిధి బైపాస్ సర్కిల్ వద్దగల అయ్యప్ప స్వామి ఆలయంలోను, కరకంతేశ్వర స్వామి ఆలయ ప్రాకారంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలోను, సత్రవాడ అయ్యప్ప స్వామి ఆలయంలోను, కీళపట్టు అయ్యప్పస్వామి ఆలయంలోను బుధవారం మకర జ్యోతి పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. అయ్యప్ప స్వామి, విఘ్నేశ్వర, సుబ్రమణ్య స్వామి విగ్రహాలను, పనునెనిమిది మెట్లను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అఖండ దీపం వెలిగించి పూజలు చేశారు. అఖండ దీపంతో ఆలయ ప్రాకారాలను చుట్టిరావడం ప్రత్యేకతను సంతరించుకుంది. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేసారు. రాత్రి అయ్యప్ప, విఘ్నేశ్వర, సుబ్రమణ్య స్వామి విగ్రహాలను విద్యుత్ దీపాలంకరణలో పట్టణ పరిధిలో ఊరేగించారు. బాణాసంచా పేలుళ్ల నడుమ ఊరేగింపు వైభవంగా జరిగింది. ఊరేగింపుగా వస్తున్న స్వాములకు స్థానికులు కొబ్బరికాయలు కొట్టి కర్పూరహారతులు ఇచ్చారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంచే బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**-ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన పద్మశాలి సంఘం**
**-ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి పద్మశాలి సంఘం భోగి శుభాకాంక్షలు**



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలంకి నారాయణవనం మండలం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం భోగి శుభాకాంక్షలు తెలిపారు. మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణవనంలో ప్రారంభం కానున్న శ్రీభద్రావతి సమేత భావన రుషి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి గోడ పత్రికను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల నాయకులు తెలుగుదేశం పార్టీ మాజీ వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం నారాయణవనం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చుకట్ల హరి, నాయకులు సందాల పెరుమాల్ బిఎం.నరేష్, మునిబాబు, మోహన్ సొరకాయలు.మునెయ్య, మాణిక్యం రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు...

## హెూరెత్తిన్న కోడిగిత్తలు

### పోటీపడ్డ యువకులు

### జల్లికట్టుతో సంక్రాంతి సంబరాలు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

సంక్రాంతి పండుగ అనగానే గ్రామాలలో కోడి పందాలు, జల్లికట్టు వేడుకలు ఉంటాయి. బోగి పండుగ సందర్భంగా రామచంద్రపురం మండలంలో నిర్వహించిన జల్లికట్టు వేడుకలో కోడె గిత్తలకు కట్టిన పలకలను దక్కించుకునేందకు యువకులు పోటీల పడ్డారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అను పల్లె పంచాయతీలో బుధవారం భోగి, సంక్రాంతి పండుగలో మొదటి పండుగ బోగి పండుగ సందర్భంగా జల్లుకట్టు వేడుకలు నిర్వహించారు. ఈ జల్లుకట్టు కు పరిసర ప్రాంతాల్లో నుంచి అనేక గ్రామాల నుండి కోడె గిత్తలకు తీసుకుని వచ్చి రంగంలోకి దింపారు. కోడె గిత్తలకు కట్టిన పలకలను దక్కించుకునేందకు పండుగ కావడంతో తిరుపతి, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి అనేక యువకులు పోటీలు పడి పలకలను దక్కించుకున్నారు. పలకలను దక్కించుకునేందకు యువకులు పోటీలు పడడంతో పలువురుకు గాయాలు అయ్యాయి. గ్రామానికి ఎక్కువగా యువకులు రావడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు త్రాగునీరు, ఆహారం అందించారు





## సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు- జిల్లా రవాణా శాఖ అధికారి/కమిషనర్



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ అధికారి కొరపాటి మురళీమోహన్ తెలిపారు. గత ఐదు రోజులుగా అర్టిజిఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టిసి నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24ఐ7 హెల్ప్‌లైన్ నెంబర్ -- 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 3 బస్సులపై కేసులు నమోదు చేయటం జరిగిందని అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర మోటార్ వాహన నియమ నిబంధనలను ఉల్లంఘించిన 20 బస్సులపై కేసులు నమోదు చేసి 3 లక్షల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు, పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఈ ప్రకటనలో తెలిపారు.

## సంక్రాంతికి సిద్ధమవుతున్న గిరి ప్రదక్షిణ మార్గం

**- రేపు నిర్వహించే గిరి ప్రదక్షిణకు ముందస్తు ఏర్పాట్లపై ఈఓ పరిశీలన**



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో సంక్రాంతి సందర్భంగా జనవరి 16న నిర్వహించనున్న గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి గిరి ప్రదక్షణ మార్గాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖ, శానిటేషన్ శాఖలకు పలు సూచనలు చేశారు. గిరి ప్రదక్షణ మార్గంలో భక్తుల సౌకర్యార్థం ఫ్రూట్స్ స్టాల్స్, త్రాగునీటి స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అంజూరు మండపం నుంచి ఎదురు సేవ మండపం వరకు రోడ్డు వెడల్పు చేయాలని, కొన్ని ముఖ్య ప్రదేశాల్లో రోడ్ సైడ్ రైలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రతి మండపానికి పూల అలంకరణ చేయాలని, గిరి ప్రదక్షణ మార్గం మొత్తం చెత్త చెదారం, వ్యర్థ పదార్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండేందుకు శానిటేషన్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం ఈఓతో పాటు ఇన్చార్జి ఈ ఈ శ్రీనివాసరెడ్డి, ఏ ఈ వేణుగోపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటకృష్ణారెడ్డి, సి సి ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులు ప్రశాంతంగా, భద్రంగా గిరి ప్రదక్షణ నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని ఈఓ సూచించారు.



## నూతన తుడా వైస్ చైర్మన్, ఇంచార్జ్ జెసిగా ఆర్ గోవిందరావు



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

తిరుపతి జిల్లాకు నూతనంగా తుడా వైస్ చైర్మన్, జిల్లా (ఇంచార్జ్) జాయింట్ కలెక్టర్ గా ఆర్ గోవిందరావును ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన బుదువారం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్ నందు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం (ఇంచార్జ్) జాయింట్ కలెక్టర్ నీ డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ తాసిల్దార్ రామాంజనేయులు నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్త్ గిరిజన కాలనీ నిరుపేద గిరిజనులకు చీరల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోట లోని గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణం లోని నార్త్ గిరిజన కాలనీ వాసులకు ఎస్ఐ పవన్ కుమార్ చేతుల మీదుగా చీరలు పంపిణి ఇవ్వటం జరిగింది. 200 మంది గిరిజనులకు దాదాపు 50,000/- రూపాయల విలువైన చీరలను అందించారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు, గ్రీన్ ఫౌండేషన్ చెర్మన్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..ప్రతీ పేదవాడు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఈ కాలనీలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఏఎంసి చైర్మన్ మ.గ్రి.ప్రమీల, ఎంపీటీసీ సభ్యులు సారా.సురేష్, షంషుద్దీన్, వార్డ్ మెంబర్ సుహాసిని, ఫౌండేషన్ సభ్యులు నౌషాద్, నాయబ్, అక్బర్ భాయి తదితరులు పాల్గొన్నారు...





## ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా పేదరికం, అసమానతలను నిర్మూలించవచ్చు

**బిలీవ్ ఎఫెక్ట్ సేవా ట్రస్ట్ సేవా కార్యక్రమంలో ఎస్సై లావణ్య**





ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు

పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా పేదరికాన్ని సమాజంలోని అసమానతలను నిర్మూలించవచ్చని సత్యవేడు ఎస్సై లావణ్య తెలిపారు. బుధవారం సత్యవేడు పట్టణంలోని ఉలవసేను ఎస్టీ కాలనీలో పండుగను పురస్కరించుకొని బిలీవ్ ఎఫెక్ట్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు శరవణ ఆధ్వర్యంలో ఎస్సై చేతుల మీదుగా 60 నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పలు విద్యా పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. తద్వారా పేదరికాన్ని, సమాజంలోని అసమానతలు నిర్మూలించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా పాఠశాలకు పంపాలని విన్నవించుకున్నారు. నిరుపేదలకు సేవలను అందిస్తున్న బిలీవ్ ఎఫెక్ట్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు శరవనన్ను మరియు సభ్యులను ఎస్ఐ లావణ్య అభినందించారు. ప్రదంతరం బిలీవ్ ఎఫెక్ట్ సేవ ట్రస్ట్ సభ్యులు మరియు కాలనీ వాసుల మధ్య ముందస్తు వేడుకలను ఎస్సై లావణ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ పుష్పారావు బిలీవ్ ఎఫెక్ట్ సేవా ట్రస్ట్ ట్రెజరర్ కృష్ణవేణి సభ్యులు శశికళ, నిరోషా, నరేష్, పలువురు స్థానికులు పాల్గొన్నారు...

## కమ్మపల్లి లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రాపురం

కమ్మవల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలుగు సంప్రదాయాన్ని మరిచిపోకుండా ఉండేందుకు ఈ యెక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని ఎం ఎస్ ఎంఈ డైరెక్టర్ చిన్నబాబు అన్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరు పుకున్నారు గ్రామస్తులు. హరిదాసు, గొబ్బెమ్మలు, కోలాటాలు, గంగిరెద్దులు ఇలా అనేక రకాల సంస్కృతి సంప్రదా యాల ప్రకారం గ్రామంలో తిరుగుతూ అందర్నీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చిన్నబాబు మాట్లాడుతూ ఎప్పటినుంచో వస్తున్న సంక్రాంతి ఆచారాలు మరగన పడిపోతున్నాయన్నారు. ఆ సంప్రదాయాలను మరవకుండా ఉండేందుకే ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఏడాది ఘనంగా గ్రామమంతా కలిసి జరుపుకుంటామన్నారు. ఈ సంక్రాంతి వేడుకలకు చూడడానికి అనేకమంది రావడంతో గ్రామం జనంతో నిండిపోయింది.





## ఉద్యోగస్తుల బకాయిలు జమ అవుతున్న సందర్భంగా ప్రభుత్వం పై హర్షం

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకు బకాయిలు జమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంకి ఏపీ ఎన్.జి.జి.ఓ కోట, వాకాడు, చిట్టామురు, మూడు మండలాల అధ్యక్షుడు తిరుమూరు.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన వాకాడు అశోకుల్లర్ సెంటర్ సమీపంలో స్థానిక ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఉద్యోగస్తులకు చెల్లింపులు నిమిత్తం నిధులు విడుదల చేసినట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల.కేశవులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు, డి.ఎ.డి.ఆర్ అరియర్స్ సెల్ంపులతో 2.25 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులకు 2.70 లక్షల మంది పెన్షన్లకు లబ్ధి కలిగిందని ఆయన సంతోష రక్తం చేశారు, రాష్ట్రంలోని 5.70 లక్షల మందికి సంక్రాంతి సందర్భంగా బిల్లులు బకాయిలు చెల్లింపులు జరిపిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక యూనియన్ తరపున అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. కోట వాకాడు చిట్టమూరు మండలాలు సంబంధించిన యూనియన్ తరపున ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రులకు, గూడూరు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ కు, మూడు మండలాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని తెలిపారు...

# ప్రజాభూమి

**తిరుపతి,చిత్తూరు** **11**

గురువారం 15 జనవరి 2025


## నారావారిపల్లి, చంద్రగిరి, తిరుపతి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించిన సీఎం చంద్రబాబు





ప్రజా ప్రతినిధి,చంద్రగిరి:
నారావారిపల్లె, చంద్రగిరి, తిరుపతి ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను పరిశీలించారు. రహదారులు, పట్టణ మౌలిక వసతులు, ప్రజా సేవలకు సంబం ధించిన అభివృద్ధి కార్యక్ర మాలు వేగవంతం కావాలని అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్ 81వ రోజు ప్రజాదర్బార్..!

- పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, టీడీపీ కార్యకర్తలు..
- ప్రజల నుంచి వినతులు స్వీకరణ..
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ..









ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:
చంద్రగిరి మండలం నారావారి పల్లెలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 81వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. భోగి వేళ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ను కలిసేందుకు చుట్టపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. లోకేష్..వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు నుంచి వినతులు స్వీకరించారు. వారసత్వంగా తమకు అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్ తిరుమలలో అంగప్రదక్షణ భక్తులకు ఆఫ్ లైన్ ద్వారా ఉన్న ఆన్ లైన్ విధానాన్ని రద్దు చేయాలని' మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు.చిత్తూరు దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో బి. శ్రీనివాసులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు.తిరుపతి, పరిసర ప్రాంతాల్లో 150 చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని, ఆయా కుటుంబాలకు ఒకే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు మంజూరుకు

ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని చేయాలని అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. టోకెన్స్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం తిరుమలలో అంగప్రదక్షణ భక్తబృందం' ప్రతినిధులు జిల్లా నింద్రమండలం, కచ్చరావేడు గ్రామంలో పాటు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని ఎస్టీ ఎరుకుల కుటుంబాలు చిరు వ్యాపారాలు చర్యలు తీసుకోవాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల

సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డేటా ఎంట్రీ ఆఫీసర్లకు ఇతర ఉద్యోగుల మాదిరిగానే వైద్య సదుపాయంతో పాటు శ్రీవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్ సూపర్ వైజర్లు, పార్ట్ టైం సూపర్ వైజర్లకు డీఈఎస్ విభాగంలో తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్ వైజర్స్ అసోసియేషన్ (ఏపీఈఎస్ సీఎస్ఏ) ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. వారసత్వంగా సంక్రమించిన తమ రెండెకరాల భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె.పార్వతి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

## బోగి వేడుకలలో కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రి







ప్రజాభూమిబ్యూరో – తిరుపతి (నారావారిపల్లి)
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబ సమేతంగా నారావారిపల్లెలో జరిగిన భోగి వేడుకల్లో పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలను భార్య భువనేశ్వరితో సహా కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఆసక్తిగా తిలకించారు. మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేలా నారావారిపల్లెలో భోగి వేడుకలు జరిగాయి.





## సకాలంలో బాధితునికి చికిత్స అందించాం

### - స్విమ్స్ లో చేర్పించి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నాం

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి (నారావారిపల్లి)
బాధితున్ని స్విమ్స్ లో చేర్పించి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం ఉదయం నారావారిపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగృహం సమీపంలో జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. సంఘటన సమాచారం అందిన వెంటనే బాధితుడికి ప్రథమ చికిత్స అందించడంతో పాటు, అత్యవసర అంబులెన్స్ ద్వారా తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్సలు అందిచినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యులు నిరంతరం పర్యవేక్షణలో ఉంచి అవసరమైన చికిత్సలు అందించారని, బాధితుడు ఆరోగ్యంగా ఉన్నాడని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మరియు విద్యాశాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన డాలర్స్ దివాకర్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి
నారావారి పల్లిలో ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మరియు వారి కుటుంబ సభ్యులను తుడా చైర్మన్ అండ్ టిటిడి ఎక్స్–ఆఫిషియో బోర్డు సభ్యులు, టీడీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్. దివాకర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మైపాడు గేట్ వద్ద తెప్పోత్సవ ఏర్పాట్ల పై మంత్రి నారాయణ సమీక్ష

**-తొక్కిసలాటకు తావు లేకుండా పకడ్బందీ చర్యలకు ఆదేశం**
**-లక్షకు పైగా భక్తులు తరలివచ్చే అవకాశం**
**-ఘాట్ వద్ద భద్రత, సౌకర్యాల పై మంత్రి దృష్టి**
**-భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు**



ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్
నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద కొలువై ఉన్న శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి వార్షిక తెప్పోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగురు.నారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెన్నానది వద్ద ఉన్న ఘాట్‌ను, భక్తుల రాకపోకలకు ఉద్దేశించిన మార్గాలను అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు.? ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కీలక అంశాలను వెల్లడించారు.. ప్రతి ఏటా మైపాడు గేట్ సెంటర్లో తెప్పోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ ఏడాది సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎక్కడా తొక్కిసలాట జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరంగా ఎటువంటి లోటు పాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. 2014లో తాను మంత్రిగా ఉన్న కాలంలోనే భక్తుల సౌకర్యార్థం ఇక్కడ ఘాట్ ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ..పెన్నా నదిలో స్వామి అమ్మవార్ల జలవిహారాన్ని భక్తులు ప్రశాంతంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్సవ సమయంలో మైపాడు గేట్ సెంటర్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. భక్తులందరూ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రి నారాయణ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్డీవో అనూష, డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి. వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు...



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు



ప్రజాభూమిబ్యూరో – తిరుపతి(నారావారిపల్లి)
సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వదినం "మకర సంక్రాంతి" సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. పాడిపంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నప్పటికీ,హోమన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలని, అందుకు అనువైన పథకాలతో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నాను అని సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికీ శుభాకాంక్షలు అని ఆయన సొంత గ్రామంలో సంక్రాంతి వేడుకలలో పాల్గొని రాష్ట్ర ప్రజలకు తెలిపారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం





ప్రజాభూమిప్రతినిధి – నగరి
టీటీడీకి చెందిన స్థానిక కరియమాణిక్య స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. నెల రోజుల పాటు గోదాదేవి వ్రతం చేస్తూ తిరుప్పావై ప్రవచనం పఠించిన భక్తులు ధనుర్మాస ముగింపు రోజున అమ్మవారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. మహిళలు ఆంజనేయ స్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలను, పండ్లు, పాలను, శివాలయం నుంచి పసుపును ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ పూజల్లో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం అమ్మవారి పసుపు, అక్షింతలు ప్రసాదంగా అందజేసారు. తిరుమల దేవస్థానం నుంచి వచ్చిన పండితులు కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకటరమణ, గుణశేఖర్, ప్రధాన అర్చకులు రమేష్ ఆచార్యులు, ధన్వంతరి ఆచార్యులు, ఆలయ సలహాకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల మధ్య హెూల్ ఏంజెల్ ట్రస్ట్ సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :
స్మాల్ చిల్డ్రన్స్ క్రైస్ మేనేజ్‌మెంట్ హెూల్ ఏంజెల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పేద పిల్లలు, మహిళల మధ్య ఘనంగా నిర్వహించారు. సేవాభావంతో సాగిన ఈ కార్యక్రమంలో పండుగ ఆనందం, సామాజిక బాధ్యత రెండూ ప్రతిబింబించాయి. ట్రస్ట్ ఫౌండర్ సెల్వరాజ్ ముఖ్య నిర్వాహకుడిగా వ్యవహరించగా, ప్రత్యేక అతిథిగా స్కందన్ రాజ్ పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్వచ్ఛంద సేవకులు, సామాజిక కార్యకర్త కవిత కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమాల ప్రాధాన్యతపై సందేశం ఇచ్చారు. సంక్రాంతిని పేదల పండుగగా భావించిన నిర్వాహకులు పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో ఇవి నిరుపేద కుటుంబాలకు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. పిల్లల కోసం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి, వారి ముఖాల్లో ఆనందం నింపారు. ఈ కార్యక్రమాన్ని కెవిబి పురం, పిచ్చాటూరు మండలాల పరిధిలో నిర్వహించగా, ఆయా ప్రాంతాల్లోని పేద పిల్లలకు విద్యా సేవలు అందిస్తున్న ట్రస్ట్ సేవలను గ్రామస్తులు, స్థానికులు ప్రశంసించారు. నిరంతరం పేద పిల్లల భవిష్యత్తు కోసం పనిచేస్తున్న ట్రస్ట్ సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

## సీఎం చంద్రబాబు నాయుడుని నారావారి పల్లెలో మర్యాదపూర్వకంగా కలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బ్యూరో
సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో స్వగ్రామం నారావారి పల్లెకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు బుధవారం సీఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చానందించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు ఆధ్వర్యంలో భోగి మంటలు



ప్రజాభూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో మురళిరాజు నివాసం వద్ద బుధవారం భోగి పండుగ సందర్భంగా భోగి కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణంరాజు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ముందుగా నియోజకవర్గ నాయకులకు, శ్రేణులకు, అభిమానులకు ముందుగా భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, ఆనందంగా ఉండా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, శ్రేణులు, అభిమా నులు పాల్గొన్నారు

## పల్లెల్లో సాంప్రదాయం ఉట్టిపడేలా భోగి సంబరాలు

- పురవీధుల్లో చిన్నారులు బోగిపిడకల దండలతో సందడి
- పలుచోట్ల సుందరంగా తీర్చిదిద్దిన రంగవల్లులు



ప్రజాభూమి ప్రతినిధి -కాజులూరు

పండుగల విశిష్టతను సాంప్రదాయం బద్ధంగా భవిష్యత్ తరాలకు చాటి చెప్పే భోగి పండుగ గ్రామాల్లో పురవీధుల్లో భోగి మంటలవద్ద చిన్నారులతో సందడి నెలకొంది.ఈమేరకు బుధవారం సంక్రాంతి పురస్కరించుకుని తొలిరోజు రామచంద్రపురం నియోజకవర్గంలో భోగి సంబరాలు ఘనంగా జరిగాయి. భోగి పండుగను పురస్కరించుకుని రంగురంగుల ముగ్గులు, పల్లె వాతావరణాన్ని భావితరాలకు తెలియజేసే హిందూ వేషధారణలో,పురుషులు పంచెలు, కండువాలు, మహిళలు పట్టు చీరలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో నిండుగా నేటి కల్చర్ కు భిన్నంగా కనిపించడం సూపరులను ఆకట్టుకున్నారు. భోగి మంటలను చిన్నలు, పెద్దలు కుటుంబ సమేతంగా హాజరై సంప్రదాయ భోగి పిడకలను మంటల్లో వేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఉద్యోగరీత్యా దూరప్రాంతాలకు వెళ్లినవారు ,ఆడపడుచులు బంధువులు బ్రతుకుతెరువు కోసంగ్రామాలు విడిచి వెళ్లిన వారంతా సంక్రాంతికి రావడంతో గ్రామాల్లో ఎదురు పడినవారు ఒకరు నొకరు అప్యాయంగా పలకరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు . మన సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలియజేసే విధంగా మూడు రోజులపాటు రామచంద్రపురం లో వివిఎస్ఎం కాలేజీ ప్రాంగణంలో నందు ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల్లో నియోజవర్గ స్థాయిలో పలువురు హాజరై అక్కడ తయారు చేసిన నమూనాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కన్నుల పండుగగా గోదా-రంగనాథుల కళ్యాణోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల వ్యాప్తం గా భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని వైష్ణవ దేవాలయాల్లో స్వామివార్లకు విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆగిరిపల్లి స్థానిక శ్రీ శోభ నాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామివారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి ఘనమైన పూజా కార్యక్ర మాలు జరిగాయి. ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, గుడిపూడి అనంతకృష్ణల ఆధ్వర్యం లో సూర్యోదయ వేళ సుప్రభాత సేవ, అభిషేకాలు, స్నపన, విశేష అలంకరణ, తిరుప్పావై పారాయణం, అష్టోత్తర శతనామావళి, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం నీరాజన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం భక్తులకు అందజేశారు. సాయంత్రం గోదా--రంగనా థుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా వైభవోపేతంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాలు, కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారని, కార్యక్రమాల పర్యవేక్షణ చేసిన ఆలయ కార్యనిర్వహణ అధికారి సీహెచ్ సాయి తెలిపారు.

# భోగి పిడకలు తయారీలో ఎంతో ఆనందం

- ఇప్పుడంతా రెడీమేడ్ దండలే
- ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

గత కొద్దిరోజులుగా ఎక్కడ చూసినా భోగి పిడకల దండలు షాపుల వద్ద వేలాడుతూ కనిపిస్తున్నాయి. పట్టణాల్లో భోగి పిడకలు అమ్ముతున్నారని గతంలో వార్తలు వచ్చేవి. అది ఇప్పుడు పల్లెలకు విస్తరించింది. పట్టణాల్లో ఆన్ లైన్ ద్వారా తెప్పించు కుంటున్నారు. వీటికి ఇప్పుడు స్టైల్ గా కౌడంగ్ కేకులని పేరు పెట్టుకున్నారు. బొత్తిగా పిడకలంటే ఇంగ్లీష్ మీడియం జనాలకు అర్థమయ్యి చావదు కదా అందుకన్న మాట. సంక్రాంతికి సొంతూరు రాలేకపోయేవాళ్లు ఇప్పుడు ఆన్ లైన్లో భోగి పిడకలు తెప్పించు కుంటున్నారు.మన కళా సంస్కృతుల విలువ మాత్రమే కాదు.సాంస్కృతిలో అవిభాజ్యమైన పిడకల విలువ కూడా వాళ్లకు బాగానే తెలుస్తుందని చెప్పవచ్చు. ఆన్ లైన్లో ఆర్డర్ పెడితే చాలు పిడకల పార్సల్ ఇంటికి వచ్చే స్తుంది. వాటితో అక్కడ సాంప్రదాయానికి లోటు రాకుండా భోగి మంటలో వేసుకుంటు న్నారు.

ఇక గోదావరి జిల్లాలలో కూడా ఇలా భోగి పిడకలు కొనే సంస్కృత పెరుగుతూ వస్తుంది. పశు సంపద తగ్గిపోవడం.నేటి పిల్లలు పేడ ముట్టుకోవడాని ఇష్టపడక పోవడం వల్ల దుకాణాల్లో దొరికే భోగి పిడకల దండలను కొని భోగి మంటల్లో వేస్తున్నారు.నిత్యం చదువుతో ఉంటే నేటి బాలలు సంక్రాంతి సెలవులు రావడంతో సెల్ ఫోన్లు తో కాలం గడుపుతున్నారు. అటువంటి పిల్లలను మోటా రు సైకిల్ పై భోగి మంట దగ్గరకు తీసుకెళ్లి మంటలో దండ వేసి ఫొటోలు తీయించుకుని స్టేటస్ ఇతర సోషల్ మీడియోలో పెట్టుకుంటు న్నారు. అంతే భోగి పండగ అయిపోయిందను కుంటున్నారు. పేడ ముట్టుకోరు,పిడకలు వేయరు, వాటిని ఎండబెట్టరు.రెడీమేడ్ దండల తోనే భోగి పండగను జరుపుకుంటున్నారు

మా చిన్నప్పుడు అంటే ఎనభై దశకంలో భోగి పండగ ఎలా జరిగిందో తెలుసుకుందాం. అప్పుడు పల్లెల్లోనే కాదు పట్నాల్లోనూ పశు సంపద పుష్కలంగా ఉండే రోజులవి. భోగి పండుగ అంటే చిన్నారులకు పట్టరాని ఆనందం. ఎందుకంటే పిడకలు తయారు చేయడానికి. అప్పట్లో ఆవు పేడ సేకరించడం అంటే ఎంతో ఆనందం.జెర్సీ ఆవులు కాకుండా కేవలం దేశీయ ఆవులు వేసిన పేడ తోనే ఈ బోగి పిడకలు తయారు చేయాలని ఆ నాటి అందరి విశ్వాసం. అందుకనే అలా దేశీయ ఆవు పేడను సేకరించి దానితో పిడకలు ఎవరికి వాళ్లే తయారు చేసుకుని గోడలు, చెట్లు పై ఎండబెట్టేవారు. అలా ఎండబెట్టిన పిడకలను జాగ్రత్తగా ఇంటికి తెచ్చి దండగా తయారు చేసేవారు. ఎవరు ఎంత పెద్ద దండ తయారు చేస్తున్నారనేది తెలియకుండా ఎవరికి వారు పోటీ పడే వారు.



భోగి రోజు వచ్చిందంటే వాళ్ళు మోహాల్లో ఆనందం మామూలుగా ఉండేది కాదు. అమ్మ లేదా అమ్మమ్మ కుంకుడుకాయలతో తలంటి, నలుగు పిండితో స్నానం చేయించేవారు. అప్పట్లో ఇన్ని రకాల షాంపూలు, సబ్బులు ఉండేవి కాదు. అలాగే టైలర్ వద్ద కుట్టించిన బట్టలు వేయించి భోగి మంట వద్దకు బయలుదేరేవారు. కుంకుడుకాయ పులుసు కళ్ళల్లో పడటం వల్ల ఎర్రబారిన కళ్ళతో కొత్త బట్టలు వేసుకుని, వారు స్వయంగా తయారు చేసిన భోగి దండ పట్టుకుని భోగి మంట వద్దకు నడుచుకుంటూ వెళ్లేవారు. అప్పుడు వాళ్ళ ఆనందం మాటల్లో చెప్పలేము. ఎందు కంటే ఆ దండ వారు తయారు చేసుకున్నది. అంటే ఎవరు బ్రాడ్ కాదు.ఓన్ బ్రాడ్. అందు కనే రెండు చేతులతో దండ పట్టుకుని ఎవరు ఎలాంటి దండలు తెస్తున్నారో చూసుకుంటూ భోగిమంట వద్దకెళ్ళేవారు. అలా పిల్లలంతా అక్కడికి చేరి ఎవరి దండ గొప్పదనేది చర్చించుకుంటూ ఆ మంటల్లో వేసేవారు. ఆ మంటల్లో బూడిదని బొట్టు పెట్టుకుని తెగ ఆనందపడేవారు.దండ గొప్పదనంతో పాటు వారు వేసుకున్న బట్టల గురించి విపరీతమైన చర్చలు జరిగేవి. ఆ రోజు కోసమే ఎన్నో రోజుల నుంచి ఎదురు చూసేవారు. ఇలాంటి అనుభూతులు నేటి కంప్యూటర్ కాలంలో కష్టమే.అలా పేడతో పిడకలు వేయడం కూడా గొప్పేనా అనేసుకోవచ్చు.అలా సొంతంగా పేడ సేకరించి పిడకల దండ తయారు చేయడంలో బోలెడన్ని జీవిత పాఠాలను నేర్చుకోవచ్చు. మార్కెట్ లో ఇప్పుడు దండ కొనుక్కోవడానికి డబ్బులుంటే సరిపోతుంది. అలా కొనడం వల్ల జీవితంలో నేర్చుకునేది ఏమీ ఉండదు. అందుకునే ఇటీవలి కమ్యూనికేషన్ స్కిల్స్ లేవనే మాట తరుచూ వినబడుతుంది. అవునులేండి ఏ కాలంలో కావలసింది ఆ కాలంలో ఉండాలి. నేటి పిల్లలను పిడకలు వేసుకోమనడం కూడా సరికాదు.

# నెరవేరిన దశాబ్దాల నాటికల



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఆ గ్రామంలో ఒక్క వాటర్ ట్యాంక్ వీధి తప్ప ఏ వీధి చూసిన సీసీ రోడ్డు తో దర్శనమిస్తుంది. గతం లో ఎన్నో ప్రభుత్వాలకు పంచాయతీ పాలకులకు విన్నవించుకున్నా గాని ఆ వీధి సీసీ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు. వీధి అంతా పిచ్చి మొక్కలు పెరిగి విషసర్పాలు సంచరించేవని ఆ సమస్యను కాలనీవాసులు సొసైటీ అధ్యక్షుడు నామా వెంకటసుబ్బారావు (కొండబాబు) దృష్టికి తీసుకువెళ్లగా సమస్యను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు , మరియు సర్పంచ్ నామా శ్రీనివాస్ తో చర్చించి పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా కృషి చేసి శంకుస్థాపన చేసిన వారం రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేసి కొండబాబుకి ధన్యవాదాలు తెలిపారు.

## జువ్విగూడెం యూత్ క్రీడాకారులకు జమాల్ ఖాన్ వాలీబాల్ కిట్ అందజేత

ప్రజాభూమి ప్రతినిధి - చింతూరు

మండలంలోని చిడుమూరు గ్రామపంచాయతీ పరిధిలో జువ్విగూడెం గ్రామానికి చెందిన పూజారి యూత్ క్రీడాకారులకు బుధవారం జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ వాలీబాల్ కిట్ను అందజేశారు. గతవారం జువ్వ గూడెం యువకులు తమకు వాలీబాల్ కిట్ కావాలని జెకెసి ట్రస్ట్ చైర్మన్ కు దరఖాస్తు చేసుకున్నారు. స్పందించిన జమాల్ ఖాన్ పూజారి యూత్ కు కావలసిన వాలీబాల్ కిట్ను అందజేసి క్రీడల్లో రాణించాలని




దురాలవాట్లకు దూరంగా ఉండాలని పెద్దల మాట పెడచెవిన పెట్టకుండా నడుచుకోవాలని క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కుంజా ఏసుబాబు,ముర్రం వినోద్, కనితి కార్తీక్, పూజరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒమ్మంగి గ్రామ ప్రజలకు సంక్రాంతి కానుక అందజేసిన వైసిపి నాయకుడు

నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వైసిపి నాయకుడు ముదునూరి మురళి కృష్ణంరాజు



ప్రజా భూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో సంక్రాంతి కానుక పేరుతో సుమారు 150 మంది నిరుపేద మహిళలు కు చీరలు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకుడు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా పేద ప్రజలకు ముందుగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపాడు నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు అండగా వైఎస్ఆర్ సీపీ పార్టీ తరపున ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు తోలేటి శేఖర్ దార నూకరాజు ,నార్లంక వెంకన్నబాబు ముమ్మిడి వీరబాబు ,సుంకర తమ్మారావు విసనాల బాబులు శైలు నాగేశ్వర్రావు ,పిలిపిల్లి అప్పారావు నూకల తాతబాబు గంట నాగేంద్ర ,గంట సత్యనారాయణ ,బుర్రె. సూరిబాబు ,కండేల సూరిబాబు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భోగి సందర్భంగా అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి - కుకునూరు

ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఎన్ ఎఫ్ఐ డబ్ల్యు, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో పండగ సందర్భంగా భోగి రోజున స్థానిక లిటిల్ స్టార్ హై స్కూల్ నందు బుధవారం నాడు ముగ్గులు పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆవుల సత్యనారా యణ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దుర్గాప్రసాద్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించారు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు మొదటి బహుమతి తాంద్ర శిరీష ములిసేట్టి సుజాత గారి జ్ఞాపకార్థం వారి భర్త మొలిశెట్టి నాగు ఎంపీటీసీ గారిచే వెండి పట్టీలు జత అందజేశారు ద్వితీయ స్థానం బి భవాని రామకృష్ణ ఫౌండేషన్ ఫౌండర్ పగల అల్లేష్ గారిచే కేబుల్ టాప్ గ్రైండర్ అందజేశారు తృతీయ స్థానం డి శశి బడుగు ఎంకన్న బాబు గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు మరియు కుమార్తెలు డ్రెస్సింగ్ టేబుల్ అందజేశారు మరియు కన్సోలేషన్ బహుమతులు వ్యవసాయ కార్మిక సంఘం ఏ ఎస్ ఎఫ్ ఐ , ఎన్ఎఫ్ఐ డబ్ల్యు సంఘాల వార్చే కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కూరాకుల బాబురావు సిపిఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## తూర్పు లక్ష్మీపురంలో ముగ్గుల పోటీలు

ముఖ్యఅతిథిగా సర్పంచ్ భార్గవి



ప్రజాభూమిప్రతినిధి - ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ భార్గవి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం ముగ్గుల పోటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం వీరంరెడ్డి పావని నిర్వహించగా ముఖ్య అతిథిగా సర్పంచ్ భార్గవి పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న సభ్యులకు బహుమతులను సర్పంచ్ భార్గవి చేతుల మీదగా అందజేశారు. సర్పంచ్ భార్గవి మాట్లాడుతూ వీరంరెడ్డి పావని, వీరంరెడ్డి మంగాదేవి, ప్రభ ఆధ్వర్యంలో గ్రామంలో జరగడం చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ భార్గవి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కప్ కైవసం చేసుకున్న నాగపూర్ ఎస్ఈసీ రైల్వే, ఢిల్లీ సీఆర్పీఎఫ్ జట్లు

పాలకొల్లులో మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కప్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు.



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన ఎమ్మెల్యే కప్ జాతీయస్థాయి కబడ్డీ టోర్నమెంట్ బుధవారం రాత్రి ఉత్కంఠభరితంగా ముగిసింది.(స్థానిక బి.ఆర్.ఎం.వి మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో, కీర్తిశేషులు ఆడిటర్ కలిదిండి రామరాజు పేరిట రాత్రింబవళ్లు ఫ్లడ్‌లైట్ వెలుతురులో సాగిన పోటీల్లో దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన 25 జట్లు తలపడ్డాయి. పోటీల బహుమతి ప్రధానోత్సవ సభలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తదితరులు గెలుపొందిన జట్టు క్రీడాకారులకు నగదు, షీల్డ్ లను అందజేసి అభినందించారు. పురుషుల విభాగంలో నాగపూర్ ఎస్ఈసీ రైల్వే జట్టు, మహిళల విభాగంలో ఢిల్లీ సీఆర్పీఎఫ్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ఎమ్మెల్యే కప్‌ను కైవసం చేసుకున్నాయి. విజేత జట్లకు రూ.1.50 లక్షల నగదు బహుమతి, షీల్డులు అందజేశారు. పురుషుల విభాగంలో ద్వితీయ స్థానంలో ఢిల్లీ రాజ్ రైఫిల్ జట్టు రూ.లక్ష, తృతీయ స్థానంలో కలకత్తా పోలీస్ జట్టు రూ.75 వేలు, నాలుగో స్థానంలో హర్యానా రూతక్ జట్టు రూ.50 వేల నగదు బహుమతులతో పాటు షీల్డులు అందుకున్నాయి. మహిళల విభాగంలో ద్వితీయ స్థానంలో వేదకూర్ హర్యానా జట్టు, తృతీయ స్థానంలో పానిపట్ రాయల్ స్పోర్ట్స్ అకాడమీ, నాలుగో స్థానంలో కలకత్తా పోలీస్ జట్లు నిలిచి వరుసగా రూ.లక్ష, రూ.75 వేలు, రూ.50 వేల నగదు బహుమతులు పొందాయి. పోటీల్లో పాల్గొన్న అన్ని జట్లకూ ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పేరుతో జరిగే కోడిపందాలు, జూదం ఆటల వైపు యువత వెళ్లకుండా మన సంస్కృతి సాంప్రదాయాలు, క్రీడలను ప్రోత్సహించే రీతిలో గత 11 సంవత్సరాలుగా మంత్రి రామానాయుడు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విలువైన బహుమతులు అందజేశారు. చివరి రోజు భోగి సందర్భంగా అర్ధరాత్రి వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాలకొల్లు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# కోడిపందాలు, పోలీస్ హెచ్చరికలు షరా మామూలే





ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

ప్రతి ఏటా పోలీస్ హెచ్చరికలు చేయడం అనంతరం కోడిపందాలు, వాటితోపాటు గుండాటలు నిర్వహించడం షరా మామూలు అయిపోయింది అంటున్నారు. ఈ కోడిపందాలు బరుల్లో, గుండాటలు కూడా నిర్వహించడం ఆన వాయితీ గా వస్తుంది. కోడిపందాలు ఆటలు లక్ష రూపాయల నుండి కోటి రూపాయల వరకు సాగినట్లుగా ప్రచారం. మొత్తం ఏపీలో కోడిపందాలు, గుండాట్లో పేర్లతో 500 కోట్ల రూపాయల నుంచి 1000 కోట్లురూపాయలు వరకు చేతులు మారినట్లు ప్రచారం. మద్యం కూడా ఏరులై పారినట్లు తెలుస్తోంది. పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ ఒకవైపు జనాభా తాకిడి, మరోవైపు రాజకీయ నాయకులు పోలీసులు సైతం లొంగక తప్పలేదని సమాచారం.



# శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పురాతనమైనటువంటి శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో భోగి పండుగన సందర్భంగా శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణాన్ని ఘనం గా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేష్ శర్మ నాగేంద్ర శర్మల ఆధ్వర్యంలో ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లెక్చరర్ వెంకటరామిరెడ్డి దంపతులు ఉబయదారులుగా పాల్గొన్నారు. అంతకుముందు భోగి పండుగను పురస్కరించుకొని ఆలయంలో భోగి మంటలను ఈవో కె.వి.రమణ ఆధ్వర్యంలో ఉదయం వేయడం జరిగింది స్వామివారికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు అనంతరం కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కళ్యాణ కార్యక్రమంలో శ్రీ రంగనాథ స్వామి శాశ్వత ఉభయ దారులు చల్లా వంశీయులు శ్రీ గోదామాత విగ్రహ దాతలు కట్టకింది పల్లె ఆదినారాయణ, భక్తవత్స లం నాయుడు చల్లా చంద్రశేఖర్ నాయుడు,అలాగే నూలు పూజ ఉత్సవ ఉభయ దారులు నారాయ ణ, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ దంపతులు, శ్రీ రంగనాథ ట్రస్ట్ తరపున సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహిళ లు పెద్ద సంఖ్యల హాజరయ్యారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.30 రోజులు పాటు గీతా పారాయణం గోదా దేవి పాశురాల ఆలాపనశ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందినటువంటి రిటైర్డ్ లెక్చరర్ నాగమల్లారెడ్డి పార్వతి దంపతుల ఆధ్వర్యంలో వారి బృందం 30 రోజులపాటు భగవద్గీత పారాయణము, గోదాదేవి పాశురాల ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చివరి రోజు వారు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.



# చదువుతో పాటు యోగాలోనూ ప్రతిభ

- ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా




ప్రజాభూమి, వేంపల్లె

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఆర్కెవ్యాలీ క్యాంపస్‌కు చెందిన విద్యార్థిని ఏ.కుమారి దక్షిణ భారత స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చూపి మూడవ స్థానాన్ని సాధించినట్లు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖేలో ఇండియా, అస్మితా యోజన ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం వేదికగా జనవరి 11 నుండి 13 తేదీ వరకు నిర్వహించిన అస్మిత యోగాసేన జోనల్ లీగ్ పోటీల్లో విద్యార్థిని పాల్గొంది. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్–నికోబార్ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీ పడి ఘనత సాధించడం జరిగింది. ఏ.కుమారి ప్రస్తుతం ఆర్జీయూకేటీ – ఆర్కెవ్యాలీ, ట్రిపుల్ ఐటీ ఇడుపులపాయ క్యాంపస్‌లో సివిల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ విజయంతో విద్యార్థిని కుమారి ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక అయింది. చదువుతో పాటు యోగా వంటి క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న కుమారి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని యోగా అధ్యాపకులు సోమేపల్లి అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, డీన్ రమేశ్, వెంకటేష్, యోగా విభాగాధిపతి భారతి ప్రత్యేకంగా కుమారిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారు ప్రోత్సహించారు.




# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

- జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని జడ్పిటిసి మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ అనేది తెలుగు ప్రజల జీవన విధానంతో, వ్యవసాయ సంస్కృతితో విడదీయరాని బంధం కలిగిన మహత్తర పండుగ అని తెలిపారు. పంట కోత పూర్తయిన అనంతరం రైతులు తమ శ్రమకు ఫలితం పొందుతూ ఆనందంగా జరుపుకునే పండుగగా సంక్రాంతి ప్రత్యేకతను ఆయన వివరించారు. ఈ పండుగ కుటుంబ సభ్యులంతా ఒక్కచోట చేరి ఆనందంగా గడిపే సందర్భమని, పెద్దల ఆశీస్సులు, చిన్నారుల నవ్వులతో ఇళ్లంతా పండుగ శోభతో కళకళలాడుతాయని అన్నారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ క్రీడలు, ముగ్గులు, హరిదాసుల కీర్తనలు, పల్లె కళలకు సంక్రాంతి ప్రాణం పోస్తుందని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా, శాంతియుతంగా, సంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు తమ తమ రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, సమృద్ధి నిండాలని రవికుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

# ముగ్గుల పోటిల్లో విజేతలకు బహుమతులు

- మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రధానం

ప్రజాభూమి, వేంపల్లె



సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటిల్లో విజేతలకు వేంపల్లె గ్రామ పంచాయతీ మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు బ హుమ తుల ను ప్రధానం చేశారు. బుధవారం స్థానిక శ్రీ గౌరీదేవి ఆలయం వద్ద పెద్ద ఎత్తున మహిళలు ఈ పోటిల్లో పాల్గొన్నారు. అనంతరం న్యాయ నిర్ణేతలు విజేతలను ప్రకటించారు. మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా మొదటి, ద్వితీయ, తృతీయ, నాల్గో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటిలను నిర్వహించి, తగిన బహుమతులు అందజేశామన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో పండుగ వాతావరణం ద్వారా ఆనందాన్ని, ఆయురారోగ్యాలని ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరారు. అలాగే బలిజ సంఘం అధ్యక్షుడు కటిక చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు సహకారంతో ఈ పోటీలు ఏర్పాటు చేసి, బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. అనేక ఏళ్లుగా ఇక్కడ ఏ కార్యక్రమం జరిగిన రాచినేని శ్రీనివాసులు ముందుండి స్పాన్సర్షిప్ చేయడం సంతోషకరమన్నారు. అలాగే ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప, గౌరవాధ్యక్షుడు కొత్తూ రు రెడ్డయ్య, కార్యవర్గ సభ్యులు బాలం నర్సయ్య, నల్లాగు నిత్యానంద, కొత్తూరు జగన్, సిద్దారెడ్డి, గాలి హరిప్రసాద్, ముత్యాల అంజీ, ఆరుశేర్ల రాయుడు, ప్రసాద్, చెంద్రాయుడు, తిరుమలశెట్టి రవి, న్యా య నిర్ణేతలు అలివేలమ్మ, ప్రవీణ, సౌజన్య, రత్న, నాయకులు కసిరెడ్డి ఆది తదితరులు పాల్గొన్నారు.

# దీపాలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి



ప్రజాభూమి, వేంపల్లె

పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి అనుసంధానంలోని స్థానిక కడప రోడ్డులో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దీపాలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించామని ఆలయ ఈఓ సుభాష్ తెలిపారు. ఆలయ అర్చకులు తిరుమల వేణు నేతృత్వంలో తెల్లవారుజామున సూర్యోదయానికి ముందే స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, తిరుప్పావై, కైంకర్యాలు, నక్షత్ర హారతులు, విశేష పూజలు నిర్వహించి భక్తులకు కలియుగ దైవం వెంకన్న దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణంతో మారుమ్రోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ పి. వెంకటరమణ, సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

- టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ అనేది తెలుగు ప్రజల జీవన విధానంతో, వ్యవసాయ సంస్కృతితో విడదీయరాని బంధం కలిగిన మహత్తర పండుగ అని ఆయన పేర్కొన్నారు. రైతులు ఏడాది పొడవునా చేసిన కష్టానికి ఫలితంగా పంటలు చేతికి వచ్చిన ఆనందాన్ని పంచుకునే పండుగగా సంక్రాంతికి ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. పంట కోత పూర్తయిన తరువాత రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని వివరించారు. ఈ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులంతా ఒకే చోట చేరి ఆప్యాయతలు, అనుబంధాలు పెంచుకునే అవకాశం లభిస్తుందని, పెద్దల ఆశీస్సులు, చిన్నారుల చిరునవ్వులతో ప్రతి ఇల్లు పండుగ శోభతో కళకళలాడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, సంప్రదాయ క్రీడలు సంక్రాంతి వేడుకలకు మరింత అందాన్ని తీసుకువస్తాయని చెప్పారు. సంక్రాంతి పండుగ ద్వారా మన పల్లె సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలు తరతరాలకు అందేలా సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత మన సంప్రదాయాల విలువను గుర్తించి వాటిని గౌరవిస్తూ పండుగలను జరుపుకోవాలని జయరామి రెడ్డి సూచించారు.

# గండి క్షేత్రం నందు సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా రీజనల్ జాయింట్ కమిషనర్ దేవదాయ శాఖ తిరుపతి వారి ఆదేశముల మేరకు శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణము నందు సాంస్కృతిక కార్యక్రమాలు బుధవారం ఉదయం 10 గంటల నుండి మహిళలతో ముగ్గుల పోటీలు, దూకుడు బిల్లా, లెమన్ అండ్ స్పూన్ ఆటలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మొదటి బహుమతి డి.జాహ్నవి కడప, రెండవ బహుమతి కె.శిల్ప ఇడుపులపాయ, మూడవ బహుమతి సి.లావణ్య గండి క్షేత్రం గెలుపొందారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజాస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ వెంకటస్వామి లు గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినట్లు ఆలయ సహాయ కమీషనర్ జె.వెంకట సుబ్బయ్య తెలిపారు.



# సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సంతోషం నింపాలి

- జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలను నింపాలని, భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను అందించాలని ఆకాంక్షస్తూ తెలుగు సంస్కృతి సంప్రదాయాల సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో చేసుకోవాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మకర సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకున్నారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# పాఠశాలల సమీపంలో వేగ నియంత్రణలు ఏర్పాటు చేయాలి :బి. పాల్ సుధాకర్, అడ్వొకేట్

ప్రజా భూమి, కడప సిటీ :



నగరంలో రోజు రోజుకూ వాహన రద్దీ అధికమవుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల సమీపంలో వేగ నియంత్రకాలు (స్పీడ్ బ్రేకర్లు) వెంటనే ఏర్పాటు చేయాలని అడ్వొకేట్ బి. పాల్ సుధాకర్ డిమాండ్చేశారు.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల భద్ర త అత్యంత ప్రాధాన్యమైందని పేర్కొన్నారు.

పాఠశాలల ముం దు వాహనాలు అధిక వేగంతో దూసుకుపోవడం వల్ల ప్రమాద ల ముప్పు పెరుగుతోందని,గత ంలో చోటుచేసుకున్న ప్రమాదా లు ఇందుకు నిదర్శనమని ఆ యన అన్నారు.ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ నియంత్రణ లోపించడం వల్ల చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడు తోందని ఆందోళన వ్యక్తం చే శారు.నగర పాలక సంస్థ,ట్రా ఫిక్ పోలీస్ శాఖ సమన్వయం తో పాఠశాలల సమీప రహదా రులపై వేగ నియంత్రకాలు ఏ ర్పాటు చేసి, వాటిపై జీబ్రా క్రా సింగ్‌లు, హెచ్చరిక బోర్డులు, స్కూల్ జోన్ సూచికలు ఏర్పా టు చేయాలని కోరారు.ఈ చే ర్యలతో ప్రమాదాలను గణనీ యంగా తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.పిల్లల భద్ర తపై ప్రభుత్వ యంత్రాంగం తక్ష ణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని బి. పాల్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు.